APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక


సిఎం రేవంత్‌తో జర్మన్ ఫార్మా ప్రతినిధుల భేటీ
2 లో..

**రిపోర్టర్లు కావలెను**
తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.
-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 06- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 13 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

### టీచర్లు మంచిగ పని చేస్తే
# మళ్లీ సీఎం నేనే!

**గురుపూజోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్**

- తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి
- ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
- ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి
- కేజ్రీవాల్ సంస్కరణల వల్లే మూడోమారు సిఎం అయ్యారు
- గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శలు






**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా శాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్న దని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షి స్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణ లు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ- మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని వరదావర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని

మిగతా 2వ పేజీలో..



## ధరణితో దుర్మార్గం
- వివావో, విఆర్‌వోల రద్దు వెనక అతిపెద్ద కుట్ర
- భూభారతతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం
- జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్ రెడ్డి

2 లో..

## ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సీఎం
- బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



## నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు
- ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు
- విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం
- ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు
- చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాంబండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్దంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు. శనివారం ఉద యం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.



### బిఆర్ఎస్ పార్టీకి
# కెసిఆరే సుప్రీం
- ఏడాదిన్నరగా తిరోగమన దిశలో పాలన
- కాళేశ్వరంపై విమర్శలతో గోదావరి జలాలు వృథా
- దెబ్బతిన్నరాష్ట్ర ప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు
- పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా
- లండన్ బిఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్- నీలగిరివార్త:**
బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్‌లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టు బడులు పెట్టడం లేదని హరీష్‌రావు విమ ర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే

మిగతా 2వ పేజీలో..



## నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు
- రైతులు నిరసన తెలిపితే వేధింపులా
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త:**
ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల

మిగతా 2వ పేజీలో..

# కవితకు బిగ్ షాక్!
- హరీష్, కేటీఆర్ స్కెచ్! జాగృతి ఖతం?
- రాజీనామా వెంటనే హరీష్ , సంతోష్‌పై ఆరోపణలు?
- కవిత, కేసీఆర్ వర్గాలుగా తెలంగాణ జాగృతి చీలిక?
- తమను రోడ్డుపై పడేశారని కవితపై రాజీవ్ సాగర్ నిప్పులు?
- జాగృతిని లేకుండా చేయాలని బీఆర్ఎస్ కీలక నేతలు ప్లాన్?

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**
బీఆర్ఎస్‌లో రాజకీయ పరిణామాలు శరవేగంగా చోటు చేసుకుంటున్న నేపథ్యం. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ కవితను సస్పెండ్ చేసింది. సస్పెండ్ జరిగిన 24 గంటల్లోపే పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేశారు.



**హరీష్ ,సంతోష్‌పై ఆరోపణలు?**
తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మాట్లో చూపించారు. రాజీనామా అనంతరం ఆమె బీఆర్ఎస్ పార్టీలో కీలక నేతలుగా ఉన్న హరీష్ రావు, సంతోష్ రావులపై కీలకమైన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా హరీష్ బయటకు కనిపించేంత మంచోడు కాదని పార్టీని లాక్కునే ప్రయత్నం

మిగతా 2వ పేజీలో..


## ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ గణపతి హోమం
2 లో..

## ఉపాధ్యాయ వృత్తి 'పవిత్ర'మైనది
- ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పవిత్ర అవార్డు స్వీకరణ
- రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న టీచర్



**సూర్యాపేట- నీలగిరివార్త :**
సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయురాలు మారం పవిత్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన విషయం తెలిసిందే. 2025 సంవత్సరానికి దేశవ్యాప్తంగా 44మంది ఎంపికవగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయురాలు మారం పవిత్ర. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె అవార్డు స్వీకరించారు. అమెరికా వంటి పాశ్యాత్య దేశాల్లో విద్యా విధానం ఎలాఉందో విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యేలా చేసేందుకు 'విద్యా వారధి' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. 'విద్యా వారధి'లో స్కూల్ పిల్లలు అమెరికాలోని విద్యార్థులతో ప్రతి అదివారం సాయంత్రం 7గంటలకు జూమ్ ద్వారా ఇంటరాక్ట్ అవుతారు.అమెరికాలో విద్యా బోధన తీరు, పదో తరగతి, ఇంటర్మీడియట్ తర్వాత ఎటువంటి ప్రవేశ పరీక్షలు ఉంటాయి మొదలైన విషయాలను అక్కడి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకుంటారు. జీవశాస్త్రంలో

మిగతా 2వ పేజీలో..

### పెట్రోల్,డీజిల్‌లను జిఎస్టీ
# పరిధిలోకి తీసుకు రాలేం
- ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త:**
మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు. తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు.టారిఫ్‌ల వల్లఎగుమతిదారులకు ఎదు



రయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా

మిగతా 2వ పేజీలో..


## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్
నలుగురు మావోయిస్టులు దుర్మరణం

2 లో..


## భారత్‌తో సంబంధాలు దిగజారాయి
- ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి

## ఇంటర్ నుంచే పోటీ పరీక్షలకు సిద్దం చేయాలి
- హాస్టళ్లతో సమన్వయం చేసుకుంటూ సాగాలి
- జాతీయ విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించేలా తర్ఫీదు
- ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ- నీలగిరివార్త :**
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. సర్వేపల్లి జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా సీఎం చంద్రబాబు




హాజరయ్యారు. టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ చదువుతున్నప్పుడే పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా విద్యార్థులను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు సూచించారు. హాస్టళ్లతో విద్యాశాఖ సమన్వయం చేసుకుంటూ విద్యార్థులను పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేయాలని ఆదేశించారు. ఇటీవల ఐఐటీలకు వెళ్లిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తనను కలిశారని గుర్తు చేశారు. ప్రభుత్వ

మిగతా 2వ పేజీలో..



## ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ గణపతి హోమం

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :**

బిఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో గణపతి హోమం చేయిస్తున్నారు. తన సతీమణి శోభతో కలిసి కేసీఆర్ పూజలో పాల్గొన్నారు. ప్రతి ఏటా వినాయక చవితి నవరాత్రుల్లో కేసీఆర్ ప్రత్యేక పూజలు చేస్తుంటారు. మరోవైపు కేటీఆర్ 5రోజులుగా ఫామ్‌హౌస్‌లోనే ఉన్నారు. అటు హరీష్ రావు రేపు లండన్ నుంచి హైదరాబాద్ రాగానే నేరుగా ఫామ్‌హౌస్‌కు వెళ్లి కవిత ఆరోపణలపై కేసీఆర్‌తో చర్చించే అవకాశం ఉంది.

## కవితకు బిగ్ షాక్!

మొదటిపేజీ తరువాయి..

చేశారంటూ కవిత సంచలన ఆరోపణలు చేశారు.

### తమను రోడ్డుపై పడేశారని నిప్పులు?

కవిత స్వచ్ఛంద సంస్థ జాగృతిలో ఇప్పుడు చీలికలు ఏర్పడ్డాయి. జాగృతి నాయకుడు మేడే రాజీవ్ సాగర్ కవితపై సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్‌ఎస్ చీఫ్ కేసీఆర్ కోసమే తెలంగాణ జాగృతికి పని చేశామన్నారు. తమను కవిత వాడుకుని ఇప్పుడు రోడ్డు మీద పడేశారని రాజీవ్ సాగర్ నిప్పులు చెరిగారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జాగృతి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్కు వ్యతిరేకంగా కవిత మాట్లాడినప్పటి నుండి తామంతా తెలంగాణ జాగృతికి దూరం అయ్యామని తెలిపారు. కవిత లేఖ రాసినప్పటి నుండే కేసీఆర్ కు ఆమె వ్యతిరేకం అయ్యారన్న ఆయన అప్పటి నుండే మేము జాగృతిని దూరం పెట్టామని రాజీవ్ సాగర్ వెల్లడించారు. దీంతో కవిత, కేసీఆర్ వర్గాలుగా తెలంగాణ జాగృతి రెండుగా చీలింది.

### రెండుగా తెలంగాణ జాగృతి?

అయితే దీనిపై జాగృతి సంస్థ కూడా స్పందించింది. ఈ సమావేశం తిరుగుబాటుదారుల సమావేశం అనే బదులుగా వెన్నుపోటు దారుల సమావేశం అని నిర్వహించి ఉంటే ఇంకా బాగుండేది అనిపిస్తుందని విమర్శించింది. బీఆర్‌ఎస్ లోని కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు లాంటి వాళ్ల మెప్పు పొందే ప్రయత్నంలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశం పెట్టినట్లుగా అనిపిస్తుందని తెలిపారు. జాగృతి అనే సంస్థ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యలో వారధిగా వ్యవహరిస్తుంది కానీ అది అనుబంధ సంస్థ కాదన్న విషయం తెలుసుకోవాలని అన్నారు. జాగృతి సంస్థను లేకుండా చేయాలని బీఆర్‌ఎస్ లోని కీలక నేతలు ప్లాన్ చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది.

## భారత్‌తో సంబంధాలు దిగజారాయి : ట్రంప్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** భారత్– అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే భావంలో మాట్లాడారు. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు– కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు– సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు– ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## సిఎం రేవంత్‌తో జర్మన్ ఫార్మా ప్రతినిధుల భేటీ

**తెలంగాణలో మెడికల్ ఎక్విప్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి**

**హైదరాబాద్- నీలగిరివార్త :** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్మనీకి చెందిన బెబిగ్ మెడికల్ సీఈవో జార్జ్ చాన్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్ ను ప్రారంభించడానికి ఆసక్తి చూపుతున్నట్లు జర్మన్ కంపెనీ తెలిపింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు– చేసేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ తెలిపారు..అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబంధించి అధ్యయనం చేసి రిపోర్టు అందించాలని అధికారులకు సిఎం ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్ తో పాటు–, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు– చేయాలని కంపెనీ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

**నలుగురు మావోయిస్టులు దుర్మరణం**

**ఛత్తీస్‌గఢ్- నీలగిరివార్త :** నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయి మృతి చెందారు. కాగా, ఈ ఘటన శుక్రవారంఉదయం దంతెవాడ– బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. దంతెవాడ– బీజాపూర్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అందడంతో ప్రత్యేక దళాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో ఇరువైపులా కాల్పులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయి మరణించారు. సంఘటనా స్థలంలో ఆయుధాలు, బుల్లెట్లు–, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు భద్రతా దళాలు. ఈ ఎన్‌కౌంటర్ తర్వాత అక్కడ భద్రతను మరింత కట్టు–దిట్టం చేశారు. కాగా, మృతిచెందిన మావోయిస్టుల గుర్తింపు పనులు కొనసాగుతున్నాయి.

# ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం

- **విఎవో, విఆర్‌వోల రద్దు వెనక అతిపెద్ద కుట్ర**
- **భూభారతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం**
- **జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్-నీలగిరివార్త :** ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని గత ప్రభుత్వం వీఆర్‌వో, వీఆర్ఏలను తొలగించిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే ధరణి తప్పులను భూభారతితో సరిచేశామని అన్నారు. లేకుంటే వారి దుర్మార్గాలు తెలిసేవి కావన్నారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి తీసుకొచ్చారు. వారి దోపిడీకి అడ్డుగా ఉన్నారని వీఆర్‌వో, వీఆర్ఏలను తొలగించారు. నిజానికి తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు. భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారన్నారు. గ్రామ పరిపాలన అధికారులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం చేతులమీదుగా జీపీవోలకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమంలో రెవెన్యూ సిబ్బంది ఉవ్వెత్తున పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూశాఖ సిబ్బంది కీలకపాత్ర పోషించారని చెప్పారు. ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సీఎం మేలు చేస్తారని అందరూ ఆశించారని, కానీ ఆరోపణలు తట్టుకోలేక సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లుగత ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. రెవెన్యూశాఖ కావాలని పొంగులేటి అడగలేదు. వారి సమర్థత గుర్తించి ఇచ్చాం. ధరణితోపట్టుకున్న దరిద్రాన్ని..భూభారతితో తొలగించే ప్రయత్నం చేశాం. ప్రజలకు రెవెన్యూ అధికారుల వల్ల సమస్యలు రాలేదు. ధరణి వల్లే సమస్యలు వచ్చాయి. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే జీపీవోలు అందుబాటులో ఉండాలి. సాదా బైనామాల సమస్యలను అధికారులు పరిష్కరించాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ చిన్న లోపం లేకుండా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా భూభారతి చట్టం తయారుచేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పేదవాడి భూములకు భరోసా ఇచ్చేలా ఈ చట్టాన్ని రూపొందించా మన్నారు. ధరణి ద్వారా ఏర్పడిన సమస్యలను గత ప్రభుత్వం పరిష్కరించలేదు. భూ భారతి చట్టం చేసే సమయంలో సీఎం నిద్రలేని రాత్రులు గడిపారు. మా ప్రభుత్వంలో అధికారులే ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరించారు. ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సమస్యలు పరిష్కరించాం. చెప్పిన మాట వినలేదని గత ప్రభుత్వాధినేత గ్రామ రెవెన్యూ వ్యవస్థను రోడ్డున పడేశారు. కానీ, ప్రజాప్రభుత్వం మాత్రం గ్రామాల్లో రెవెన్యూ అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టింది. డిసెంబర్ చివరిలో భూభారతి వెబ్‌సైట్‌లోని రికార్డులను ప్రింట్ తీసి ప్రదర్శిస్తాంఅని పొంగులేటి తెలిపారు.

# టీచర్లు మంచిగ పనిచేస్తే మళ్లీ సీఎం నేనే

మొదటిపేజీ తరువాయి..



సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు– చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు– చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు– పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంధ విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయా లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ–లు పెట్టు–కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీచర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటీకి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి అని సీఎం అన్నారు.

# బిఆర్‌ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం

మొదటిపేజీ తరువాయి..

అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్‌అండ్ గ్రీట్‌కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం.గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణరాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది.తలసరి విద్యుత్ వినియోగంలో కూడా అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు. మ్యానిఫెస్టోలో పెట్టుకోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్లద్వార నీళ్లియ్యకపోతే ఓట్లు అడుగనని చెప్పిన గొప్ప నాయకుడు. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు కట్ ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24గంటల నాణ్యమైన కరెంటును అందించారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ ప్రతీ ఉదయం విద్యుత్‌పై సమీక్ష చేసి,పవర్ కొనుగోలు టైమ్స్‌ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు.అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం కూడా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని చేపట్టింది. పదేండ్లయినా కూడా భారతదేశంలో 'హర్ ఘర్ జల్' పూర్తికాలేదు. కానీ తెలంగాణలో మూడేండ్లలోనే మిషన్‌భగీరథను పూర్తి చేసుకున్నాం. వ్యవసాయానికి సాగునీరు, తాగునీరు అందుతాయి. మిషన్ కాకతీయ ద్వారా మూడేండ్లలో దాదాపు 30 వేల చెరువులను పునరుద్ధరించాం. ఈ కార్యక్రమం మొత్తం దేశం దృష్టినే ఆకర్షించింది. దీనిని ఆదర్శం తీసుకుని అమృత సరోవర్ కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్రం.. అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి అధికారులను పంపించింది. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 7.7 శాతం గ్రీన్ కవర్‌ని పెంచి ఇండియాలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. అదేవిధంగా ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దారు. ఎన్నికల ముందు ఒకాయన కేసీఆర్ 24 గంటలు కరెంటు– ఇచ్చిండు, నేను 48 గంటలు కరెంటు– ఇస్తా అని చెప్పిండు. కేసీఆర్ కల్యాణ లక్ష్మి కింద రూ.లక్ష ఇస్తున్నారు కదా, మేము తులం బంగారంతో పాటు– రూ.లక్ష ఇస్తామన్నారు.ఆంధ్రాలో ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేది అని అనేవారు. ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో పది ఎకరాలు కొనవచ్చు. ఇప్పుడు రూ.10 లక్షలు తక్కువకు అమ్ముదామంటే ఎవరూ కొనేవాళ్లు లేకుండా పోయింది. కాళేశ్వరం మోటర్లను మిడ్ మానేరు నుంచి ఆపరేట్ చేస్తాం. 37 లక్షల ఎకరాల ఆయకట్టు–కు నీళ్లు వస్తాయి. సాధారణ వర్షపాతం ఉన్న సంవత్సరంలో ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసుకుంటే అక్కడినుంచి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. . ఎక్కడ వర్షపాతం లేకున్నా మేడిగడ్డ వద్ద నీళ్లు ఉంటాయి. 37 లక్షల ఎకరాలకు సాగునీరు, 60 శాతం తెలంగాణకు తాగునీరు పరిశ్రమలకు 60 టీ–ఎంసీలు ఇవ్వొచ్చు. కాళేశ్వరంలో 141 టీ–ఎంసీల నీటి నిల్వ సామర్థం ఉంది. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని రేవంత్ రెడ్డి అన్నాడు. రూ.7 వేల కోట్లతో –టె–ండర్లు కూడా పిలిచారు. కాళేశ్వరం కూలిపోతే మల్లన్న సాగర్ నుంచి నీళ్లను మూసీకి ఎలా తీసుకెళ్తావు రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశావు. దానికి ఆధారం కాళేశ్వరం, మల్లన్న సాగరే కదా. కాళేశ్వరం లేకున్నా రికార్డ్ పంట పండిందని ఉత్తంకుమార్ రెడ్డి అంటున్నారు. మీ ప్రభుత్వం వచ్చాక ఒక చెరువు దగ్గర ఒక చెక్ డ్యాం కట్టారా?, ఒక ప్రాజెక్టు కట్టారా?, ఒక ఎకరానికి అయినా నీల్లు ఇచ్చారా అని ఆయనను అడిగా. మరి ఇంత పంట ఎలా సాధ్యమైందని ప్రశ్నించా. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని' హరీశ్ రావు అన్నారు.

## నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు

మొదటిపేజీ తరువాయి..

పేరిట వేధిస్తారా..? అని ప్రశ్నించారు. యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్ధరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా..? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం. ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా... రాజ్యాంగాన్ని పట్టు–కుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె అని కేటీ–ఆర్ డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయ వృత్తి 'పవిత్ర'మైనది

మొదటిపేజీ తరువాయి..

ఆమె బోధన వినూత్నంగా ఉంటుందని విద్యార్థులు తెలిపారు. ప్రతి పాఠ్యాంశాన్నీ విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు– వివరిస్తారు. ప్రయోగాల్లో సాంకేతికతను వినియోగిస్తారు. విద్యార్థులు శ్రద్ధగా వినడంతో పాటు– ప్రయోగాలు చేసేందుకు ఇష్టపడుతుంటారు. 2019లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు. 2021లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు. టె–క్ మహీంద్ర సైన్స్ అండ్ –టె–క్నాలజీ విభాగం నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయ పోటీల్లో ట్రాన్స్‌ఫార్మింగ్ అవార్డు. 2023లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సారాబాయి టీ–చర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డును జమ్మూ కశ్మీర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రవిశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. 2023–24లోరాష్ట్రఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందారు. ప్రస్తుతం 2025లో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన మారం పవిత్ర పదో తరగతి వరకు వేములపల్లి, తడకమళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు.

## ఇంటర్ నుంచే పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

పాఠశాల లు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రతిష్ఠాత్మక జాతీయ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు సాధించేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర యూనివర్సిటీకి నాలుగో ర్యాంక్ రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటివి మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నట్లు– స్పష్టం చేశారు. పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. అంకిత భావంతో పనిచేస్తూ ముందుతరాలకు మార్గదర్శులు కావాలని టీచర్లకు సూచించారు. గురువులు చూపించిన దారిలో నడవడం వల్లే తాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ–లో చదువు కోగలిగానని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. పిల్లల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. విద్యాశాఖలో ఏడాదిలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. లీప్ మోడల్‌ను అందరం కచ్చితంగా అమలు చేయాలి. మెగా పేరెంట్–టీచర్ సమావేశాలు ఏర్పాటు చేశాం. పిల్లలను యోగా, క్రీడలు, ఎన్‌సీసీ వైపు ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వ విద్యను రాజకీయాలకు దూరంగా ఉంచాం. పుస్తకాల సంచులపై ప్రముఖుల ఫొటోలు ముద్రించాం. సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ పేర్లు పెట్టాం. న్యాయపరమైన సమస్య లు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం అని లోకేశ్ వివరించారు.

# ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సిఎం

**పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**



**హైదరాబాద్- నీలగిరివార్త:** బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు.బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 06.09.2025




## ఘనంగా నియో ప్రగతి ఉన్నతపాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవం

**నీలగిరి వార్త నారాయణఖేడ్ : సెప్టెంబర్ 5**

నారాయణఖేడ్ పట్టణంలో గల నియో ప్రగతి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.ప్రకాష్, కరస్పాండెంట్ వెంకట రత్నం లు మాట్లాడుతూ విద్యార్థులకు విద్య బుద్దులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయ వృత్తి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అందులో భాగంగా పిల్లలందరూ వారి వారి తరగతి ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేసి వారి యొక్క ఆశీర్వాదాన్ని తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ కే. వెంకటరత్నం, ప్రిన్సిపాల్ కె ప్రకాష్ ,మరియు ఉపాధ్యాయ బృందం ,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు




## టు బి హెచ్ కె రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు: నామినేషన్‌ల స్వీకరణ పూర్తి

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిది**



హైదరాబాద్: టు బి హెచ్ కె రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్ డబ్ల్యు ఏ) మేనేజింగ్ కమిటీ ఎన్నికల కోసం జిల్లా కో-ఆపరేటివ్ అధికారి (డి సి ఓ) ఆధ్వర్యంలో 23 బ్లాక్‌ల (1 నుండి 23 మరియు 41) నుండి నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం (05-09-2025) విజయవంతంగా ముగిసింది. బ్లాక్ నం. 7 ఎన్నికలు ఇప్పటికే పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల స్థితి నివేదిక ప్రకారం, వివిధ బ్లాక్‌లలో పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య ఈ విధంగా ఉంది:
బ్లాక్ 1, 2, 6, 9, 11-14, 16, 17, 19, 20, 41: ఒక్కొక్క బ్లాక్‌లో 9 మంది అభ్యర్థులు బ్లాక్ 3, 5, 15: 11 మంది అభ్యర్థులు బ్లాక్ 4, 18: 10 మంది అభ్యర్థులు బ్లాక్ 8, 10, 21: 14 మంది అభ్యర్థులు బ్లాక్ 22: 19 మంది అభ్యర్థులు బ్లాక్ 23: 17 మంది అభ్యర్థులు ఈ ఎన్నికలు 13 సెప్టెంబర్ 2025న జరగనున్నాయి. సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. అసోసియేషన్ సభ్యులందరూ తమ బ్లాక్‌ల ప్రాతినిధ్యం కోసం ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని జిల్లా కో-ఆపరేటివ్ అధికారి కోరారు. ఈ ఎన్నికలు సమాజ శ్రేయస్సు కోసం నాయకత్వాన్ని ఎన్నుకునే కీలకమైన అవకాశం. సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతున్నాము.

## అన్నదేవరపేట సొసైటీలను విజిలెన్స్ తనిఖీలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి,అన్నదేవరపేట కోఆపరేటివ్ సొసైటీలను తనిఖీ చేసిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు.ఈ సందర్భంగా విజిలెన్స్ ఇన్స్పెక్టర్ జి.మధుబాబు మాట్లాడుతూ ,ఎస్పీ స్నేహిత ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలంలో పలు సొసైటీలో తనిఖీలు చేస్తామన్నారు .తాడిపూడి సహకార బ్యాంకుకు సంబంధించి ఎటువంటి అవకతవకలు లేవన్నారు. అన్నదేవరపేట సొసైటీలో రికార్డు సరిగ్గా లేనందున సొసైటీ సెక్రెటరీ పాపోలు శ్రీనివాస్ ను హెచ్చరించి పలు సూచనలు చేశాము అని అన్నారు .దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని సెక్రటరీని ఆదేశించమన్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు , సెక్రటరీలు ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూయూరియా, రుణాల విషయంలోసమాచారం ఇస్తూ ఉండాలని అన్నారు.అనంతరం తాడిపూడి సెక్రెటరీ బొర్ర రామచంద్రరావు మాట్లాడుతూ,తాడిపూడి గ్రామంలో 700 ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేస్తున్న అన్నారు కొత్తగా నియమితులైన సొసైటీ అధ్యక్షులు నామ వెంకట సుబ్బారావు (కొండబాబు) ఆధ్వర్యంలో మండలంలో ఎక్కడలేని విధంగా మూడు దఫాలో యూరియా వచ్చిందన్నారు.ప్రస్తుతానికి మా గ్రామంలో యూరియా కొరత లేనప్పటికీ రానున్న రోజుల్లో సార్వ ,దాల్వా సాగు సంబంధించి 15 టన్నులు యూరియా అవసరం ఉందని అధికారులకు తెలిపారు.
దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత తొందరగా రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా యూరియాను అందించే ఏర్పాట్లు చేస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఇన్స్పెక్టర్‌జి.మధు బాబు,ఏ.జీ లక్ష్మీనారాయణ కానిస్టేబుల్ జి.వి.ఎస్ లోవ రాజు తాళ్లపూడి మండల వ్యవసాయ అధికారిని రుచిత పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ సమస్యలు పరిష్కరించాలి

### - తెలంగాణ అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్

**తాండూరు, సెప్టెంబర్ 5 :**

కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. శుక్రవారం తాండూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు బుగ్గప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రీ పై మరి పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలన్నారు. విద్య బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు ఇవ్వాలని, విద్యా వాలంటీర్లకు నియమించిన వేతనాన్ని వారికి అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు . ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. అదనపు పనులు రద్దు చేయాలి. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి. రాష్ట్రవ్యాపిత పిలుపులో భాగంగా వికారాబాద్ డీఈవో పీఎం విద్య, పోటీ సెంటర్ల కోసం ఈ నెల 1 నుంచి 9తొమ్మిది వరకు నిర్వహిస్తున్న కొత్తవారికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వనికి అంగన్వాడి యూనియన్ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అందించే ఇంగ్లీష్ మీడియం విద్యకు వ్యతిరేకం కాదు. ప్రీ ప్రైమరీ పీఎం విద్య పై నా రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైనది కాదు. ఇది ప్రభుత్వ విద్యను బలపెత్తం చేయకపోగా, ప్రభుత్వంలో భాగమైన అతి ముఖ్యమైన ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక, శరీరక ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్ సమస్తను నిర్వీర్యం చేసేందుకు ఈ విధానం ఉంది. ఎందుకంటే ఆరు సంవత్సరాల లోపు పిల్లల కు కావాల్సింది విద్య ఒకటే కాదు విద్య కంటే కూడా పౌష్టికారం అత్యంత ముఖ్యమైనదని అన్నారు. ఎందుకంటే 70% శారీరక, 90% మెదడు మానసిక అభివృద్ధి వయసులోనే జరుగుతుంది. వయసును బట్టి కావలసిన క్యాలరీల శక్తి గల పౌష్టికాహారం అందించే లక్ష్యంతో 50 సంవత్సరాల క్రితం ఐసిడిఎస్ పుట్టింది. ఆరు సంవత్సరాల లోపు పిల్లల జీర్ణశక్తిని పరిగణలోకి తీసుకొని ఈ ఆహారాన్ని ఐసిడిఎస్ సప్లై చేస్తుంది. ఈ పౌష్టికారాన్ని నిర్లక్ష్యం చేస్తే ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో శారీరక మానసిక ఎదుగుదల ఉండదు. ఎదుగుదల లేనప్పుడు ఇంగ్లీష్ మీడియం విద్యను నేర్చుకునే తెలివితేటలు కూడా పిల్లలకు రావు. పైగా శారీరక మానసిక అభివృద్ధి జరగకపోతే జీవితాంతం శారీరక మానసిక అంగవైకల్యంతో ఈ పిల్లలు బాధపడవలసి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు తెలంగాణ భావితరాల అభివృద్ధికి ఆటగంగా మారుతుంది. అదే సందర్భంలో ఇంగ్లీష్ మీడియం విద్య అనేది ఇప్పుడు సమాజం యొక్క పరిస్థితులలో చాలా అవసరమని మేము భావిస్తున్నాము. అలా అని ఐసిడిఎస్ను నిర్వీర్యం చేయడం దీనికి పరిష్కారం కాదు. అలా చేస్తే ఒక డిపార్ట్మెంటు బలోపేతం కోసం, మరొక డిపార్టుమెంటును నాశనం చేయడమే అవుతుంది. ప్రభుత్వ విద్య బలపడాలంటే, ప్రైవేట్ విద్యను నిర్వీర్యం చేయాలన్నారు. ఆరు




సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలి. శారీరక మానసిక ఎదుగుదల పర్యవేక్షణతో పాటు ప్రీ ప్రైమరీ పీఎం విద్యను అందించడానికి కావలసిన విద్య ఆరవతతో పాటు అపరమైన అనుభవం ఉన్న అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు ఉందన్నారు. అయితే ఈ విద్యకు ఆటంకంగా ఉన్న ఐసిడిఎస్ను సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులను వెంటనే రద్దు చేయాలి. విద్య, ఐసిడిఎస్ శాఖలకు ప్రభుత్వం నిధులు పెంచి అన్ని మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ, ప్రైవేటు, విద్య రెండు సమాననే విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది.నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి, ఐసిడిఎస్ ,ప్రభుత్వ విద్యను బలపరచాలన్నారు. 50 సంవత్సరాల అనుభవమున్న ఐసిడిఎస్ సంస్థను కాపాడుకుందాం ప్రైవేట్ విద్యకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అదనపు బీఎల్ఓ డ్యూటీ చేసి రద్దు చేసి, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి ఐసిడిఎస్ను సమస్త ఘాతం చేయాలి ఐసిడిఎస్ను పక్కనపెట్టి ఇతర సంస్థకు ద్వారా ఆయా టీచర్లను నియమించడం వ్యతిరేకిస్తున్నాము రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ప్రీ ప్రైమరీ పి యం శ్రీవిద్య ను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి. విద్యా బోధన బాధ్యతను అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఇవ్వాలి. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్కు ఇవ్వాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. ఐసిడిఎస్ సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులను రద్దు చేయాలి. అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐసిడిఎస్ తాండూర్ ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు బాలమణి ,భేబి , జయంతి ,రామంజమ్మ భాగ్యలక్ష్మి , మాణిమల ,విజయలక్ష్మి, సంధ్య , లలిత ,వసంత ,అంగన్వాడీ టీచర్స్ ఆయలు పాల్గొన్నారు.

## సాయి నగర్ కాలనీ గణనాథుని మండపం వద్ద వేలంపాటలో స్వామివారి కలశం దక్కించుకున్న యానాల కృష్ణారెడ్డి

**హయత్ నగర్ నీలగిరి వార్త**

హయత్ నగర్ డివిజన్ పరిది బీడీఎల్ సాయినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం స్వామివారి లడ్డూలు, కలశం, పట్టువస్త్రాలు, తదితరాలకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో స్వామివారి కలశాన్ని 4,516 రూపాయలకు టిఆర్ఎస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యానాల కృష్ణారెడ్డి సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. స్వామివారి కలశాన్ని దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు కృష్ణారెడ్డి తెలిపారు.



## 60కోట్ల మోసం కేసు

### శిల్పాశెట్టి దంపతలకు లుకౌట్ నోటీసులు

**ముంబై,సెప్టెంబర్5నీలగిరి వార్త ప్రతినిధి**

బాలీవుడ్ నటి శిల్పా శెట్టి , ఆమె భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా దంపతుల కు మరోషాక్ తగిలింది. రూ.60 కోట్ల మోసం కేసులో ఈ స్టార్ కపుల్స్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. పెట్టుబడి పేరుతో భారీ మొత్తంలో మోసం చేశారని శిల్పా శెట్టి దంపతులపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ముంబైకి చెందిన వ్యాపారి, లోటస్ క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డైరెక్టర్ దీపక్ కొఠారీ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాలీవుడ్ నటి శిల్పాశెట్టి, రాజ్‌కుంద్రా దంపతులపై ముంబయి పోలీసులు లుకౌట్ సర్క్యులర్ జారీ చేసారు. ఓ వాణిజ్య ఒప్పందంతో ముడిపడి ఉన్న వ్యవహారంలో ముంబయికి చెందిన వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేశారన్న అభియోగాలతో ఈ జంటపై గతంలో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఆర్థిక నేరాల విభాగ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు ప్రస్తుతం ఈ జంట ట్రావెల్ లాగ్‌లను పరిశీలిస్తున్నట్లు- పేర్కొన్నారు. ఆ సంస్థ ఆడిటర్‌ను సైతం విచారించినట్లు- సమాచారం. కేసు విచారణ సమయంలో దేశం విడిచిపోకుండా ఉండేందుకు లుకౌట్ సర్క్యులర్ జారీ చేస్తుంటారు. ఒప్పందానికి సంబంధించి రూ.60 కోట్లు- మోసం చేశారని శిల్పా శెట్టి, రాజ్ కుంద్రాలపై దీపక్ కొఠారి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు జుహు పోలీసులు ఆగస్టు 14 కేసు నమోదు చేశారు. ఓ వైపు దీనిపై విచారణ జరుగుతుండగా శిల్పా దంపతులు తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తున్నారని అందుకే లుకౌట్ నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు- సీనియర్ పోలీస్ అధికారి శుక్రవారం తెలిపారు.

## కల్వకుట్లది కుటుంబ ఆస్తుల తగాదా

### తెలంగాణ వనరులను దోచుకున్నారు

### పంపకాల తగాదతోనే తాజా పరిస్థితులు

### మాజీమంత్రి కడియం శ్రీహరి ఆరోపణ

**జనగామ,సెప్టెంబర్5నీలగిరి వార్త ప్రతినిధి**

కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న గొడవలు ఆస్తికి సంబంధించినవే నని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాట్ కామెంట్స్ చేశారు. శుక్రవారం జనగామ జిల్లాలోని లింగాల గణపురం మండలం నవాబుపేట రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడారు. పదేళ్ల అధికారంలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకుందని విమర్శించారు. ధరణిని అడ్డుపెట్టుకొని వేల ఎకరాల భూములు కబ్జా చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని కేసీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు సంపాదించిందని ఆక్షేపించారు. వేల ఎకరాల భూములు, వేలకోట్ల రూపాయలు పంచుకునే క్రమంలో కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని కడియం శ్రీహరి చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబ గొడవలతో తెలంగాణ ప్రజలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా సంబంధం లేదని క్లారిటీ- ఇచ్చారు. తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడానికి ప్రధాన కారణం కేసీఆర్ బిడ్డ లిక్కర్ కేసులో ఇన్వాల్వ్ అయినందుకేనని షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత లిక్కర్ కేసులో విచారణను ఎదుర్కోవడం అనేక రోజులు జైల్లో ఉండటం సరైన పద్ధతి కాదని తాను బయటకు వచ్చానని చెప్పుకొచ్చారు. అవినీతి డబ్బులను పంచుకోవడంలో వారి మధ్య జరిగిన గొడవే తప్పా.. మరి ఇంకా ఏం లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు.

## మంత్రిని కలిసిన ఔట్సోరింగ్ ఉద్యోగులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెట్ కమిటీల ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం మార్కెట్ కమిటీలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చైర్మన్ కె.ఆర్ సూర్యనారాయణ ఔట్సోరింగ్ ఉద్యోగుల సమస్యలను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కలిసి సమస్యలను వివరించారు ఈ సందర్భంగా ఔట్సోరింగ్ యూనియన్ నాయకులు యూనియన్ నాయకులు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వము నుండి మార్కెట్ కమిటీలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ గురించి రిపోర్ట్ ఇమ్మని మార్కెట్ కమిటీలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని వారికి మినిమం టైం స్కేల్ వర్తించేలాగా ప్రభుత్వానికి నివేదిక పంపించాలని మంత్రివర్యులు కోరి ఉన్నారు. తప్పనిసరిగా రెండు మూడు రోజులలో మార్కెట్ కమిటీలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సమగ్రమైన నివేదిక పంపించి వారికి తగు న్యాయం చేస్తామని మినిమం టైం స్కేల్ వర్తింప చేయాలని అలాగే ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా మనకు కూడా 62 సంవత్సరాలు రిటైర్మెంట్ వయసు వర్తింప చేయాలని అనేక సమస్యలతో కూడుకున్న వినతిపత్రము రాష్ట్ర కార్యవర్గం తరపున గతంలో ఇచ్చి ఉన్నాము. దాని గురించి వివరంగా గౌరవ అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ దగ్గరుండి మంత్రి అచ్చం నాయుడు కి సమస్యలు వివరించి మంత్రి దగ్గర నుండి హామీ తీసుకోవడం జరిగింది.
ఖచ్చితంగా మార్కెట్ కమిటీలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేలు వర్తింపచేసేలాగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గం తరపున రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నక్కావెంకటరత్నం రాష్ట్రనాయకులు కృష్ణాజిల్లాఅధ్యక్షులుకె.కోటేశ్వరావు పాల్గొన్నారు.

నీలగిరివార్త
సంపాదకీయం

# వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి

ఒక్కో రైతుది ఒక్కో బాధ..ఒక్కో గాథ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. మనకు ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు. కానీ వారు మాత్రం ఎలాంటి ఆసరా లేకుండా సత్తువ తగ్గి పోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు. విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జిఎస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ...మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జిఎస్టీని తీసుకుని వచ్చారు. జిఎస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుంటున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్దివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపు ఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండించినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. దేశీయంగా నూనె పంటలను ప్రోత్సహించడం పెద్ద పనేం కాదు. ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ అలా చేయడానికి ప్రభుత్వాల వద్ద పథకాలు లేవు. ప్రోత్సహించా లన్న దమ్ము లేదు. అందుకే ఏ పంట వేసినా రైతులు అల్లకల్లోలం అవుతున్నారు. మొన్నటికి మొన్న మామడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు– కాదని రైతులు చెప్తున్నారు. పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని, తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఏలా ఇదో ప్రహసనంగా మారుతోంది. ఇటీవల వరకు వర్షాలు కురవడంతో పంట పాడవుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఉల్లిని దాచుకోవడానికి, అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు తెరపివ్వడంతో వెంటనే విక్రయించుకుంటున్నారు. మళ్లీ వర్షాలు పడితే ఉల్లి కుళ్లిపోతుందనే భయం వారిని వెంటాడుతుండడంతో కోతలపై దృష్టి పెట్టారు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. సెప్టెంబర్ నెల మొత్తం ఈ సంస్థ ద్వారానే ఉల్లిని అదే ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఎకరాకు 70 క్వింటాళ్ల ఉల్లి దిగుబడి వస్తోంది. క్వింటాలు రూ.1,200 లెక్కన కొంటే రైతుకు రూ.84 వేలు మాత్రమే లభిస్తుంది. ఎకరా ఒక్కంటికీ రూ.66 వేల నష్టం వస్తోంది. తమకు గిట్టుబాటు– ధర కల్పించాలని కోరుతున్నారు. సెప్టెంబర్ మధ్యలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ఆపేసినా, అక్టోబర్‌లో కొనుగోలు చేయకపోయినా రైతుకు నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు నిర్ణయం ఆలస్యం కావడంతో కొందరు రైతులు అప్పటికే తమ పంటను మరింత తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. మెత్తబడిన, తడిసిన, కుళ్లిన ఉల్లిని వేరు చేసి తేవాలని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఇ–పాస్ రిసిప్ట్ ఇస్తే సరుకును తీసుకొని రశీదు ఇస్తున్నారు. వారం రోజుల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. సకాలంలో ప్రభుత్వం డబ్బులు జమ చేయకపోతే ధాన్యం బకాయిలులాగ ఉల్లి బకాయిలూ మిగిలిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో ఉంది.సుంకాలు తగ్గించి ఎగుమతులు పెంచాలి. కనీసం రూ.3 వేలకు ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుకుం టున్నారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మాండగా అన్ని నూనె గింజలను పండించగలను మన భూముఉల కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండించగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు– ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు– తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30–40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధ్రప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు. ఆక్వా ఉత్పత్తులకు దేశీయంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ, ఆక్వా రంగ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కష్టాలతో అనేక సమస్యలను ఎదుర్కొంటూ పండిస్తున్న రైతులకు ఏటా దెబ్బమీద దెబ్బ పడుతున్నా పరిష్కార దిశగా చర్యలు కానరావడం లేదు.

# ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు

## - 71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు

**హైదరాబాద్,సెప్టెంబర్5నీలగిరి వార్త**

ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు–కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ మహా గణపతి శనివారం గంగమ్మ ఒడికి చేరనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఖైరతాబాద్ వినాయకుడ్ని దర్శించుకున్నారు. బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా.. నష్టాలు వచ్చినా అన్నింటిని భరించుకుంటూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాలను నిర్వహించినందుకు ఉత్సవ కమిటీ–లోని ప్రతీ ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను నిర్వహించుకున్నాం. మహా గణపతి నిమజ్జనానికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు– పూర్తి చేశాము. మత సామరస్యానికి హైదరాబాద్ నగరం గొప్ప ఉదాహరణ. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు తెలంగాణకి మంచి పేరు తెచ్చి పెట్టాయని అన్నారు.



# వివాదంగా కేరళ కాంగ్రెస్ పోస్ట్

## - బీఆర్‌ను అవమానించడమేనంటూ బిజెపి మండిపాటు

**పాట్నా,సెప్టెంబర్5నీలగిరి వార్త**

సిగరెట్, పొగాకు, బీడీలపై కేంద్రం నిర్ణయించిన జీఎస్టీలను విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ పెట్టిన పోస్టు వివాదానికి దారి తీసింది. బీడీ, బిహార్ 'బి'తోనే మొదలవుతాయని పేర్కొనడంపై భాజపా మండిపడుతోంది. అసలేం జరిగిందంటే.. కేంద్రం జీఎస్టీ శ్లాబుల్లో మార్పులు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా సిగరెట్, పొగాకుపై ఉన్న 28 శాతం పన్నును 40 శాతానికి పెంచింది. బీడీలపై 28 శాతం పన్నును 18 శాతానికి తగ్గించింది. దీన్ని విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ ఓ పోస్టు పెట్టింది. 'బీడీ, బిహార్ బి తోనే మొదలవుతాయి. వాటిని ఇకపై పాపంగా పరిగణించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఆ తర్వాత ఈ పోస్టును డిలీట్ చేసింది. ఈ క్రమంలోనే ఇది వైరల్‌గా మారగా.. భాజపా నేతలు దీనిపై భగ్గుమంటు–న్నారు. ఇది బిహార్ ప్రజలను అవమానించడమేనని మండిపడతున్నారు. బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ఈ పోస్టుపై ఎక్స్‌లో స్పందించారు. 'మొదట ప్రధాని మోదీ, ఆయన దివంగత తల్లిని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అవమానించింది. ఇప్పుడు మొత్తం బిహార్‌కే అవమానం జరిగింది. ఇది కాంగ్రెస్ నిజమైన లక్షణం అని అన్నారు. భాజపా అధికార ప్రతినిధి షెహబాజ్ పునావాలా కూడా ఇదే వ్యాఖ్యలు చేశారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ దీన్ని ఆమోదిస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఈ పోస్టుపై జేడీయూ నాయకుడు సంజయ్ కుమార్ స్పందిస్తూ.. 'బి అంటే బీడీ మాత్రమే కాదు.. బుద్ధి కూడా.. అది కాంగ్రెస్‌కు లేదు' అని తీవ్ర విమర్శలు చేశారు. బిహార్‌కు ఏదైనా మంచి జరుగుతుందంటే.. అది ఆ పార్టీని చిరాకు పెడుతుందని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుపై కాంగ్రెస్ ఇప్పటివరకు స్పందించలేదు.

# నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

### ట్యాం బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు
### విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
### ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం
### ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు
### చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం

**హైదరాబాద్,సెప్టెంబర్5నీలగిరి వార్త**

వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్దంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు– చేసింది. నిమజ్జనం సమయం లో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు– చేసినట్టు చెప్పారు. ఆర్అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు– చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించు కోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచనలు ముందుగానే చేశామని తెలిపారు. విగ్రహాలు అమ్మే దూల్ పేట్ లాంటి ప్రాంతాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు– చెప్పారు. ఈ సారి వినాయక నిమజ్జనాలకు పది వేల పైగా టస్కర్ వాహనాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పది లక్షల మంది భక్తులు నిమజ్జనంలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. శనివార ఉదయం ఆరు గంటలకు బడా గణేష్ శోభాయాత్ర స్టార్ట్ అవుతుందని తెలిపారు. నాలుగో నెంబర్ క్రేన్ వద్ద 12 గంటల వరకు నిమజ్జనం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. బడా గణేష్ నిమజ్జనం చూడటానికి వచ్చేవారు వ్యక్తిగత వాహనాలు కాకుండా ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్కే భవన్, ఖైరతాబాద్ ఃః÷ూ స్టేషన్ తదితర ప్రాంతాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు– చేసినట్లు– తెలిపారు.
వినాయక విగ్రహాలు వచ్చే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని.. భక్తులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్ బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తుందని తెలిపారు. ఆయా రూట్లో జనరల్ ట్రాఫిక్ అనుమతి ఉండదని చెప్పారు. ఇక సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యాటీ–÷–న, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్ బండ్ కు చేరుకుంటాయని చెప్పారు. టోలిచౌకీ, మెహిదీపట్నం నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుకుంటాయని అన్నారు. టప్పచబుత్ర, ఆసిఫ్ నగర్ నుంచి వచ్చే విగ్రహాలకు ఎంజే మార్కెట్లోకి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నట్లు– తెలిపారు సీపీ జోయల్ డేవిస్. సౌత్ ఈస్ట్ జోన్ కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్ గూడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపులు ఉంటాయని తెపారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, దరుశిఫా ప్రాంతాలలో ట్రాఫిక్ ను మళ్లించనున్నట్లు– చెప్పారు. ఇదిలావుంటే శుక్రవారం కూడా ఖైరతాబాద్ వద్ద భక్తుల రద్దీ కొనసాగింది. మహాగణపతి దర్శనం నిలిపివేసినప్పటికీ శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో గణనాథుడిని దూరం నుంచి చూసేందుకు నిర్వాహకులు అనుమతిస్తున్నారు. మరోవైపు శనివారం మహాగణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

### కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు
### ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సిఎం
### పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,సెప్టెంబర్5నీలగిరి వార్త**

బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు.
కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు.బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## సాయి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**హయత్ నగర్ నీలగిరి వార్త**

హయత్ నగర్ డివిజన్ పరిది బీడీఎల్ సాయినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ సేవే మాధవసేవ అని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా కలిసి మెలిసి భగవంతుని నామస్మరణతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దాదాపు 3000 మందికి పైగా అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానికులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం జరిగిన లడ్డు వేలం పాటలో మొదటి లడ్డును అద్దం రవి 38 వేలకు, రెండవ లడ్డును 21,116 రూపాయలకు రాంప్రసాద్, స్వామివారి పట్టు వస్త్రాన్ని 4600 రూపాయలకు దేవప్రసాద్, స్వామివారి కలశాన్ని 4516 రూపాయలకు యానాల కృష్ణారెడ్డి సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఇంచార్జ్ ప్రెసిడెంట్ ఎం. అశోక్ రావు, సెక్రటరీ భరద్వాజ, జాయింట్ సెక్రటరీ డి. శోభారాణి, ట్రెజరర్ బి.ఎస్. హనుమత్ ప్రసాద్, ఆడిటర్ జి. సీతారాం, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుబ్బరాయుడు, శేషయ్య శర్మ, కొమరయ్య, ఎస్. ఎస్ రావు, మల్లేశం, బీమా చారి, హరి కిరణ్, రామక్రిష్ణ, రాంరెడ్డి పాండు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో కేశవపల్లి గ్రామం నుండి బిజెపి నుండి బిఆర్ఎస్ చేరిక

### కేశవ్ పల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీలో చేరిక

### బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు. అంతమొల్ల దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబుపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ లోకి వలసలు రావడం స్టార్ట్ అయినాయని మండల అధ్యక్షులు పేర్కొన్నారు అదేవిధంగా నవాబుపేట మండలంలో. బిజెపి కాంగ్రెస్ పార్టీ లనుండి బిఆర్ఎస్ పార్టీలోకి గ్రామ గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు రావడానికి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి లాభం లేదని ఈ ఐదు సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ధైర్యం కూడా కాంగ్రెస్ పార్టీకి లేదని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఎప్పుడో పోయిందని మళ్లీ వచ్చే ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని అదేవిధంగా వచ్చే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామంలో కేసీఆర్ పేరు మీదనే ఆయన పెట్టిన జెండా పైన ప్రజలకు ఎంతో నమ్మకం ఉందని కచ్చితంగా ప్రతి గ్రామంలో బి.ఆర్.ఎస్ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచి ఎన్నికలలో ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా పుంజుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు అదేవిధంగా మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాకు పెద్దదిక్కుగా ఉన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఉన్నంతవరకు బిఆర్ఎస్ పార్టీలోకి ప్రతి గ్రామం నుండి వలసలుగా కార్యకర్తలు నాయకులు రావడానికి మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన సంక్షేమ హామీలు ఏవి నెరవేరలేదని ప్రజలను నమ్మించి మోసం చేసి ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రంలో చేస్తున్న అన్యాయాలకు బిజెపికి డిపాజిట్లు కూడా రావని పేర్కొన్నారు మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రతి మహిళకు ప్రతి కుటుంబానికి ఆసరాగా వీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని పేర్కొన్నారు. కేశవ పల్లి గ్రామం నుండి మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి తో పాటు నరసింహారెడ్డి మబ్బు రమేష్ హెచ్ కిష్టయ్య కుమార్ వినోద్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మల్లారెడ్డి కొండారెడ్డి రాములు కేశవ్ పల్లి గ్రామం నుండి మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కలిశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగేందర్ గౌడ్, నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీటీసీ ఎక్మామిడి వి .పురుషోత్తం చారి. ఆఫీస్ ఇంచార్జ్ ముకుంద రెడ్డి. తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రధాని మోడీకి పాలాభిషేకం

**తాండూరు, సెప్టెంబర్ 5 :**

దేశ ప్రధాని నరేంద్ర మోడీకి తాండూరులో బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో మోడీ ఫొటోకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం మాట్లాడుతూ జీ ఏస్ టి తగించడం వలన పేద ప్రజలకు మేలు జరిగిందనారు. నిత్యవసర వస్తుల పై కూడా జీ ఏస్ టీ తగ్గడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంతరాం లలిత, నాయకులు కృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# విధి విసిరే చివరి అస్త్రం ముసలితనం

### లోకంలో పుట్టిన ప్రతీవాడు వృద్ధోపనిషత్ లో భాగస్వామి

### మనిషి జీవన ప్రయాణంలో చివరి మజిలీ వృద్ధాప్యం

### నిజానికి వృద్ధాప్యం శాపమో పాపమో కాదు అది ప్రకృతి పరమధర్మం

**నీలగిరి వార్త సెప్టెంబర్ 05 వనపర్తి జిల్లా ప్రతినిధి.పెద్ది గారి రంజిత్ కుమార్**

విధి విసిరే చివరి అస్త్రం "ముసలితనం" వృద్ధాప్యపు బందిలదొడ్డిలో నువ్వు ఒంటరివి. వృద్ధోపనిషత్ లోని ప్రతీ పేజీ 'మసకే',సాయం తక్కువ,సలహాలు ఎక్కువ,మనిషి ఏడో ఋతువే "వృద్ధాప్యం", కాలధర్మంలో దేహధర్మమే "వృద్ధాప్యం",మంచం మీద వెల్లకిలా పడుకొని ఆకాశం వైపు చూస్తూ ఉంటావు. గగనంలో నక్షత్రాలు ఒక్కొక్కటిగా మాయమైపోతూ ఉంటాయి. ఈ లోకంలో పుట్టిన ప్రతీవాడు "వృద్ధోపనిషత్"లో భాగస్వామి కాకతప్పదు. జీవితం భళ్లున తెల్లవారుతుంది. మెల్లగా చీకటి పడుతుంది. వృద్ధుడికి వెన్నుపై కళ్ళుంటాయన్న ఓ నానుడి వుంది. అంటే వృద్ధాప్యంలో వెనుక చూపే తప్ప ముందు చూపు వుండదు. జీవితంలో మనం ఎన్నో సాధించి ఉండవచ్చు గాక. మన కీర్తి నాలుగు దిక్కులా ప్రసరించి ఉండొచ్చు గాక అయితే వృద్ధాప్యంలో దాన్నెవరూ గుర్తించరు. అసలు పట్టించుకోరు. ఓ సారి సీనియర్ సిటిజన్ బడిలోకి అడుగుపెడితే సమాజం మన గురించి పట్టించుకోదు. పాత వస్తువులా ఓ పక్కన పడేస్తుంది. "ఆరోజుల్లో నేను" అంటూ గత వైభవ చర్విత చర్వణం తప్ప భవిష్యత్ ఆలోచన వుండదు. కాళ్ళు, కీళ్ళు, ఒళ్ళు సడలి, కదల్లేక, మెదల్లేక, దేహాన్ని వదల్లేక, ఏమీ చేయలేక, వృద్ధులు పడే మనోవ్యథ అంతా ఇంతా కాదు. వృద్ధాప్యం అనేసరికి అదేదో శాపంగా భావిస్తుంటారు జనం. నిజానికి వృద్ధాప్యం శాపమో పాపమో కాదు. అది ప్రకృతి పరమధర్మం. వృద్ధాప్యం రాగానే బయటివాళ్ళు సరే కుటుంబ సభ్యులు కూడా చులకనగా చూస్తారు. నిన్న మొన్నటిదాకా తలొంచిన వానపాములు సైతం తలెగరేసి, నిలదీస్తాయి. లెక్కలు అడగటం మొదలెడతాయి. "ఏమండీ / నాన్నగారూ." అంటూ విధేయంగా వుండే భార్యాపిల్లలు కూడా ధిక్కరించడం మొదలు పెడతారు. వాళ్ళేదో పుడింగులన్నట్లు లేనిపోని సలహాలు, సూచనలు ఇస్తుంటారు. ఏంమాట్లాడినా, యేం చేసినా వాళ్ళకు నచ్చదు సరికదా 'చాదస్తం' అంటూ కరివేపాకులా తీసిపారేస్తారు. లోకువగా చూస్తారు. మధ్యతరగతి కుటుంబం అయితే, మనం సంపాదించిన డబ్బు ఆసుపత్రి ఖర్చుల కోసం ఖర్చు పెట్టాలా? లేక చూసీ చూడనట్టు మరణం కోసం వేచి ఉండాలా అన్న ఆలోచనతో మన పక్కగదిలో మనవాళ్ళే చర్చిస్తూ ఉంటారు. అర్ధరాత్రి ఏ నొప్పితోనో నీకు మెలకువ వస్తుంది. పక్కగదిలోని వారికి నిద్రాభంగం చేయాలా వద్దా అన్న ఆలోచనతోనే తెల్లవారుతుంది. ఆరాత్రి నిద్ర కరువవుతుంది. చివరి మజిలీ... !

మనిషి జీవన ప్రయాణంలో చివరి మజిలీ వృద్ధాప్యం. మనం కాదనుకున్నా కూడా కోరి వస్తుంది వృధ్ధాప్యం. మనిషి జీవితం ఋతువులతో ముడిపడి వుంటుంది. వసంత ఋతువుతో మొదలయ్యే కాలం శిశిరంతో ముగుస్తుంది. వసంతకాలం మన పుట్టుక అనుకుంటే, శిశిరం వృద్ధాప్యం. వసంతంలో ప్రకృతి ఆకుపచ్చగా, రంగురంగుల పూలతో మురిపిస్తుంది.మనసు ఉల్లాసభరితమవుతుంది. ఇక శిశిరానికొచ్చేసరికి ఆకులు పండి, ఎండి, రాలి, చెట్లు మోడులవుతాయి. అలాగే వృద్ధాప్యంలో మనిషి దేహం కూడా ఒడలి, ఎండిన మోడవుతుంది. అయితే వృద్ధాప్య దశకు చేరుకున్నారంటే జీవితంలో వాళ్ళు ఎన్నెన్ని చూసివుంటారు. ఎంత అనుభవంగడించి వుంటారో! ఒక్క సారి ఆలోచిస్తే తెలుస్తుంది. అందుకే వృద్ధుల్ని భారంగా కాకుండా గౌరవంగా చూడాలి. వారి అనుభవాన్ని యువతరం చూపుడువేలుగా తీసుకొని ముందుకు నడవాలి. అప్పుడు వాళ్ళ భవిష్యత్తు మహత్తరంగా వుంటుంది. కానీ దురదృష్టం యేమంటే, వృద్ధుల్ని గౌరవించడం అటుంచి అసలు లెక్కేచేయరు. కొందరైతే ముసలాళ్ళను భరించలేక వృద్ధాశ్రమాల పాలు చేస్తారు. ఇవాళ మనం చేసిందే రేపు మన పిల్లలు కూడా చేస్తారన్న సోయి ఏమాత్రం వుండదు. ఏతావాతా వృద్ధాప్యం శాపంగా మారుతుంది. యవ్వనంలో హెల్త్ ఇన్సూరెన్స్ మానేసి ఆ డబ్బు పిల్లల కాలేజీ ఫీజు కట్టేస్తాం. మధ్య వయసులో సంపాదించింది ఖర్చుపెట్టి పిల్లల్ని విదేశాలకు పంపుతాం. నా కొడుకు అమెరికాలోనో, ఇంకేదో దేశంలో వున్నాడనో, కూతురు ఆస్ట్రేలియా లోనో ఇంకేదో దేశంలో ఉన్నదనో గర్వంగా చెప్తూ ఫాల్స్ ప్రిస్టేజి ఫీలవుతాం. అంతా బాగానే



వుంటుంది. పిల్లలూ విదేశాల్లో సెటిలైపోయి బాగుంటారు. మన వృద్ధాప్యంలో మాత్రం వాళ్ళు కనీసం చూడటానికి కూడా రారు. అప్పుడప్పుడు సీజనల్ గా వచ్చే సెల్ ఫోన్ కాల్స్ తోనే సరిపెట్టుకోవాలి. తృప్తి పడాలి. కొడుకో, కూతురో, మనవడో గుర్తొచ్చి, వాళ్ళతో మాట్లాడాలని ఫోన్ చేస్తే 'సారీ! బిజీ.' అంటూ సమాధాన మొస్తుంది. పుట్టిన కొత్తలో పక్క మీద శిశువు నెలల తరబడి కదలకుండా ఎలా ఉంటుందో, వృద్ధాప్యంలో తిరిగి అదే పరిస్థితి సంభవిస్తుంది. అయితే ఒకటే చిన్నప్పుడు ఆలనాపాలనా చూసుకోవటానికి కన్నతల్లి ఉంటుంది. వృద్ధాప్యంలో ఎవరూ వుండరు. అదృష్టం బాగుంటే అప్పుడప్పుడూ వచ్చి



పలకరించే కూతురు తప్పదన్నట్టు సేవలు చేసే కోడలూ వుండొచ్చు. అనాథాశ్రమంలో అయితే వాళ్ళు కూడా ఉండరు. అయితే ఇది అందరికీ జరుగుతుందని కాదు. కొందరుంటారు అదృష్టవంతులు తల్లిదండ్రుల్ని ప్రేమించే పిల్లలూ వుంటారు. అలాంటివాళ్ళు తల్లిదండ్రులు వృద్ధులైనా నెత్తిన పెట్టుకొని ఎంతో ప్రేమతో చూసుకుంటారు. బతుకంతా బుద్ధిబలం మీద ఆధారపడ్డ వారికి ముసలితనం కన్నా పెద్ద శిక్ష వుండదేమో? బాగా బతికిన మహామహులే ముసలితనం రాగానే దిగజారి హీనమై పోవడం చూస్తూనే ఉంటాం. ఇలాంటి అవస్థను తలుచుకుంటేనే భయమేస్తుంది. భగవాన్! ఇలాంటి దురవస్థ ఎవరికీ రాకూడదు. ఇందులో నుంచి అందర్నీ తప్పించు తండ్రీ. వృద్ధాప్యం శాపం కాదు. ఓ వరం. ఏకాంతంలో సంగీతాన్ని వింటూ కాలక్షేపం చెయ్యొచ్చు. ఓపిక, సదుపాయముంటే పెరటి మొక్కల్ని పరిరక్షిస్తూ కాలం గడపొచ్చు. చిన్న పిల్లలుంటే కొద్దిసేపు వారికి ఇంటరెస్టు ఉన్న టాపిక్స్ కబుర్లు చెప్పుకోవచ్చు, ఆడుకోవచ్చు. ఏం చేసినా అఫెక్షన్ బ్యాంక్ లో ఆప్యాయతని క్రెడిట్ చేసుకుంటూ వెళ్ళాలి. ఎప్పుడైతే మనం మానసికంగా ఇలా ప్రిపేర్ అవుతామో? మన వృద్ధాప్యాన్ని ఓ పది సంవత్సరాల పాటు వాయిదా వెయ్యొచ్చు. కావున ఇప్పటికే సీనియర్ సిటిజన్స్ అయినవారు, భవిష్యత్తులో సీనియర్ సిటిజన్స్ కాబోయేవారు జీవితం మనల్ని ఎలా నడిపిస్తే అలా నడవాలి. అందరూ ఆ దరికి చేరేవారే! కొంత ముందు, కొంత వెనుక. అంతే! ఒక్కొక్క వృద్ధుని అనుభవం ఒక్కో జీవితకాలం. వాళ్ల నుండి ఏంతో నేర్చుకోవచ్చు యువత. డబ్బులు పెట్టినా కొనలేని అనుభవాలు వృద్ధాప్యం. ఇప్పటికైనా మన తల్లిదండ్రులను గౌరవిద్దాం పూజిద్దాం.

# తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్ని ఇస్తారని తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శుక్రవారము జాతీయ ఉపాద్యాయ దినోత్సవం సందర్భంగా కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ఉపాద్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన్న సమావేషానికి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాద్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించి దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంకరించిన దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ కు నివాళులు అర్పించారు.రాధాకృష్ణన్ ఆంధ్రా, బెనారస్ విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్ గా కూడా పనిచేశారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని గౌరవించి వారి జన్మధినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం.మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ , తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులదే నని, అందరికీ మార్గదర్శకులు గురువులు అన్నారు.ఏ దేశ భవిష్యత్తు అయినా తరగతి గదిలోనే ఉంటుందన్నారు. ఒక ఇంజనీర్ ప్రాజెక్టులు నిర్మిస్తాడు, సైంటిస్ట్ రాకెట్లు తయారు చేస్తాడు, డాక్టర్ వైద్యం చేస్తాడు. కానీ వీరందరినీ తయారు చేసేది ఉపాధ్యాయులే అన్నారు .సమాజానికి ఉపయోగపడే విదంగా విద్యార్థులను తయారు చేసేది ఉపాద్యాయులని , గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం కలిగింది.సమాజ నిర్మాతలు, మార్గదర్శకులు ఉపాధ్యాయులు.విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులే. నేను, జిల్లా కలెక్టర్, యస్ పి , ఉన్నతాధికారులు అందరమూ కూడా ఒకనాడు విద్యార్థులమే. మాకు చిన్నప్పుడు విద్య నేర్పిన గురువులు వలనే జ్ఞానం, విలువలు అబ్బినవి.మెరుగైన సమాజం ఉండాలంటే నాణ్యమైన విద్య ఉండాలి.విద్య వచ్చిన వారికి సమాజంలో మంచి గౌరవం ఉంటుంది.ధనం ఉన్న వారికంటే విద్యావేత్తలకే ఎక్కువ గౌరవం ఉంటుంది. అలాంటి విద్యావేత్తలను తయారు చేసేది గురువులు.రాష్ట్రంలో అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలు కలిపి 26,000 ఉన్నాయి, ఇందులో సుమారు ఇరవై లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు.ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు రావడానికి ఉపాధ్యాయులు పగలు, రాత్రి కష్టపడుతున్నారు, భవిష్యత్తు తరాలు బాగుండాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు అధికంగా ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.ఈ ఏడాది బడ్జెట్లో 23 వేల 108 కోట్ల రూపాయలు కెటాయించారు.ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇవ్వడానికి టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ వారి సహకారంతో రాష్ట్రంలోని ఐటిఐ లను అడ్వాన్డ్ టెక్నాలజీ సెంటర్స్ గా అభివృద్ధి చేశారు. అందులో మన వికారాబాద్, మర్పల్లి ఐటిఐ లు కూడా ఉన్నాయి. పదేళ్ళ తరువాత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్



చార్జీలను 200 శాతం పెంచి,ఇప్పటికే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి మెలసి చదువుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చాకనే మొదటిసారి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందన్నారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ డాక్టర్ సర్వే పల్లి రాధా కృష్ణ ఉపాద్యాయ వృత్తి నుండి రాష్ట్ర పతి స్తాయి వరకు ఎదగడం లో ప్రత్యేక మైన స్తానం ఉపాద్యాయులదే నని, మాడల్ స్కూల్స్ మరియు గురుకుల పాటశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. పరిగి శాసన సభ్యులు రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లో ఉత్తమ ఉపద్యాయులుగా 50 మందికి సన్మానం అవార్డ్స్ ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందన్నారు.ఎస్సి, ఎస్ టి, బిసి, మైనార్టీ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మార్పుకు ఉపాద్యాయులే ముఖ్యమని , ఈ సందర్భంగా అందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా విద్యా శాఖ అధికారిని రేణుకా దేవి, మండల విద్యాదికారులు, ప్రదాన ఉపాద్యాయులు , ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



రైతులకు సరిపడ్డ యూరియా అందుబాటులో ఉంది వ్యవసాయ సంచాలకులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు . కొవ్వూరు మండలం మద్దూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘమునకు యూరియా తనిఖీలో భాగంగా శుక్రవారం మద్దూరు సొసైటీ లో తనిఖీలు చేశారు. అనంతరం వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ యూరియా రైతులు కు అందుబాటులో ఉంది అని తెలియచేసారు. అలాగే యూరియా లో నత్రజని 46% ఉంటుందని అవసరం మేరకే రైతులు వాడాలని తెలిపారు. వరికి చిరు పొట్ట దశలో 25 కేజీలు యూరియా మరియు 25 కేజీలు పొటాష్ వాడాలని రైతులకు తెలియజేశారు. మద్దూరు పరిధిలో 6.75 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అలాగే శనివారం కొవ్వూరు 12.6 మెట్రిక్ టన్నులు వేములూరు 12.6 మెట్రిక్ టన్నులు దొమ్మేరు 20. మెట్రిక్ టన్నులు యూరియా వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ గంగాధర్, సొసైటీ అధ్యక్షులు నాయుడు వీర్రాజు సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ఎడమ కాలువలో ఇద్దరు వ్యక్తుల గల్లంతు

ఒకే కుటుంబంలో తండ్రి కొడుకులు నీటిలో గల్లంతవ్వడంతో గ్రామంలో విషాద ఛాయలు

ఎఫ్డిఆర్ఎఫ్ బృందంతో గాలింపు చర్యలు చేపడుతున్నామన్న స్థానిక ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, డి.ఎస్.పి,ప్రభుత్వ అధికారులు

గజఈతగాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్థానిక ఎమ్మార్వో

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 5**





గణేష్ నిమజ్జన కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది.వేములపల్లి మండల కేంద్రంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువలో శుక్రవారం ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు.ప్రమాదంపై స్థానిక అధికారులు వివరణ ఇస్తూ శుక్రవారం రోజున మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు గణేష్ విగ్రహాన్ని నిమజ్జన కార్యక్రమానికి వేములపల్లి మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువ పరిధిలోనికి తీసుకువచ్చారని.విగ్రహాన్ని కాలువలో నిమజ్జన కార్యక్రమం ముగించుకున్న తర్వాత ఆగ మోత్కూర్ గ్రామానికి చెందిన పున్న సాంబయ్య(45)అనే వ్యక్తి కాలువలోనికి దిగి కాళ్లు కడుక్కోవడానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసు వారు హెచ్చరించగ అక్కడినుండి వెళ్లి పక్కనే ఉన్న మెట్ల దగ్గర దిగి కాళ్లు కడుక్కుంటూ ఉండగా కాలుజారి నీటిలో పడడం జరిగిందని,అతడు నీటిలో పడిన దానిని గమనించిన అతని కుమారుడు పున్న శివమణి(20)తండ్రిని కాపాడడానికి కోసం నీటిలో దూకగ ఇద్దరు కూడా ఒకరినొకరు అలుముకొని నీటి ప్రవాహానికి కొట్టుకు పోవడం జరిగిందని చెప్పారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ప్రమాద స్థలానికి చేరుకుని వెంటనే ఎఫ్డిఆర్ఎఫ్ బృందాన్ని రప్పించడం జరిగిందని వీలైనంత త్వరగా వారిని బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు.నిమజ్జన కార్యక్రమ ప్రాంతంలో మొదటి రోజు నుండి అక్కడికి వచ్చినటువంటి ఈతగాళ్ల విషయంలో స్థానిక ఎమ్మార్వో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారు విధులకు రావడం మానివేశారని ప్రమాదం జరిగిన సమయంలో వారు ఉంటే ఇంతటి ఘోరం జరిగి ఉండేది కాదని అక్కడే ఉన్న ప్రత్యక్ష సాక్షులు చర్చించుకున్నారు.చనిపోయిన వ్యక్తికి ఒక కూతురు కూడా ఉండడంతో గత పది సంవత్సరాల క్రితం తల్లి చనిపోవడం,ఇప్పుడు తండ్రి మరియు అన్న ఇద్దరు మరణించడంతో అనాథ అయిన ఆ చిన్న పాపను చూసి మోత్కూర్ గ్రామంలోని ప్రజలు దుక్కోదృతులు అయితున్నారు.

# రోడ్డువేసి కొన్నిసంవత్సరాలు గడిచిపోయినరోడ్డుకు మరమ్మత్తులు కరువాయే

- తాడవాయి స్టేజి నుండి నేలమర్రి వరకు అధ్వానంగా ఉన్న రోడ్డు
- బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోలా ఆంజనేయులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 05**



మునగాల: మండల పరిధిలోని తాడువాయ స్టేజి నుండి నేలమర్రి వరకు ఉన్న రోడ్డును రోడ్డు ఇరువైపులా గుంటలు పడి వర్షం పడినప్పుడు నీరు నిలిచి ద్విచక్ర వాహనదారులకు మరియు పాదచారులకు ఇబ్బందికరంగా మారింది కావున కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాల్సిందిగా మునగాల మండల బీసీ సంఘం మండల ప్రధానకార్యదర్శి కోల ఆంజనేయులు డిమాండ్ చేశారు.

# వేలం పాటలో లడ్డు పాడిన వారికి సర్వం శుభం కలుగుతుంది

పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

గణేష్ నవరాత్రి సందర్భంగా నిత్యం ఉదయం, సాయంత్రం వందల మంది భక్తుల పూజల అందుకున్న మహిమానిత్వమైన గణేష్ లడ్డూను వేలం పాటలో పాడి దక్కించుకున్న వారికి అంతా మంచే జరుగుతుందని పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. శుక్రవారం గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద జరిగిన లడ్డు వేలంపేటలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ లడ్డూ వేలంపాటలో దక్కించుకున్న వారికి సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని, ఉద్యోగం లేని వారికి ఉద్యోగం వస్తుందని, వివాహం కాని వారికి వివాహం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా 21 కేజీల లడ్డు వేలంపాట 30,116/- లకు రెడిన్ ల్యాబ్ శ్రీనివాస్ దక్కించుకున్నారు. 11 కిలో లడ్డును 21,777/- రూపాయలకు జిల్లకల్లు వెంకటా చారి వేలం పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లడ్డు విజేతల్ని గండూరి కృపాకర్ శాలువాలతో సన్మానించారు. అనంతరం గణేష్ నిమజ్జన శోభాయాత్రను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కుక్కడపు భిక్షం, కృష్ణ, సామగాని ఉపేందర్, కొప్పు సందీప్, వేణు, తుంగతుర్తి కార్తీక్, మామిడి సాయి, శ్రీకాంత్,శివ ,ఉపేందర్, మణి, ఉమేష్, అజయ్, ఫణి, ప్రసన్న, రెడిన్ శీను, అజయ్ తదితరులు పాల్గొన్నారు



# అంగ రంగ వైభవంగా గణేష్ నిమజ్జనం

రికార్డు స్థాయిలో 1,80,000 వేల రూపాయలతో గణేష్ నగర్ లడ్డూని వేలంలో దక్కించుకున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి.

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని 3వ,వార్డులో తొమ్మిది రోజులపాటు శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మూడవ వార్డు గణేష్ నగర్ లో సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి నిమజ్జన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వాహకులు నిర్వహించారు.

ఈ సందర్భంగా హుజూర్ నగర్ నియోజకవర్గం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో,మహిళా మణుల కోలాట నృత్య ప్రదర్శనలతో వేలంపాటలో దక్కించుకున్న 36 కేజీల వరసిద్ధి గణపతి లడ్డును తల మీద ఎత్తుకొని తీసుకొని వెళ్లారు.ఈ సందర్భంగా కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు వసంతాలుగా గణేష్ నగర్ లో ఘనంగా గణేశుని ఉత్సవాల నిర్వహిస్తున్నామని,ఈ సంవత్సరం కూడా అదే ఉత్సాహంతో ఉత్సవాలు నిర్వహించామని,ప్రతిరోజు వరసిద్ధి గణపతికి నిత్య పూజల తో పాటు సాయంత్రం వేళలో చిన్నపిల్లలకు డాన్స్ బేబీ డాన్స్,ఆటలు,పాటల పోటీలు, మహిళలకు కోలాట,భరతనాట్య ప్రదర్శనలు,నృత్య ప్రదర్శనలు ఘనంగా నిర్వహించామని,మహానదాన కార్యక్రమంలో మూడు వేలకు మందికి పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని,నిమజ్జన కార్యక్రమంలో భక్త మహిళా మణులు అందరూ ఒకే రంగు చీరల ధరించి కోలాట ప్రదర్శన చేశారని,ఈ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని సంపత్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు సంకలమద్ది అశోక్ రెడ్డి,వట్టి కూటి శ్రీనివాస్ గౌడ్,ఎజిపి సురేష్ నాయక్,సక్రునాయక్,నంద్యాల వెంకట రెడ్డి,గంజి శివ,సులువ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,బచ్చలకూరి బాబు, వెంకటనారాయణ,కొండా నాయక్, అనంత రాములు,పాలెపు నాగరాజు, నకీరకంటి అంజయ్య,చంద్రావు,వెంకట రెడ్డి,నాగేంద్రబాబు,కాలనీవాసులు,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# ఇందిరా అనాధవృద్ధాశ్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐదుగురు వృద్ధ మహిళలు ఒక పురుషుడు చేరిక

ఆశ్రమనిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మను అభినందించిన అధికారులు

**మునగాల: సెప్టెంబర్ 5**



మునగాల: మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలో స్థానిక ఇందిరా అనాధవృద్ధాశ్రమంలో సూర్యాపేట జిల్లాకలెక్టర్ ఆదేశాల ప్రకారం ఐసిడిఎస్ అధికారులు ఐదుగురు అనాధవృద్ధ మహిళలను, కోదాడ ఆర్డిఓ ఎల్ సూర్య నారాయణ, ఒక వృద్ధుడిని ముకుందాపురం గ్రామంలో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమానికి తరలించారు, ఈసందర్భంగా ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతూ, నాగిరెడ్డి విజయమ్మ ఇలాంటి వృద్ధులను,మానసిక వికలాంగులను ఆశ్రమాన్ని కల్పించి వారికి అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి ఎంతో శ్రద్ధ తీసుకుంటున్న ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, ను అధికారులు అభినందించారు.అంతేకాకుండా ఈ ఇందిరా అనాధ వృద్ధాశ్రమానికి దాతలు ముందుకు వచ్చి ఆశ్రమానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ శోభాయాత్ర

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 5**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి గణేష్ నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జ శోభాయాత్ర గ్రామంలోని పెద్ద చెరువులో నిమజ్జనానికి ప్రశాంతమైన వాతావరణంలో పిల్లల నృత్యాలతో ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు బాధ్యత వహించి పిల్లలను దూరంగా ఉంచి శోభయాత్ర ఘనంగా నిర్వహించి నిమజ్జ కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈకార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు కాలనీవాసులు వివిధ పార్టీల నాయకులు గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నిమగ్న కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకున్నారు.

# చెరువుపల్లి లో ఘనంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో 16వ గణేష్ ఉత్సవం

అంగరంగ వైభవంగా కన్నుల పండగ సాగిన గణనాధుని నిమజ్జనం

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 5**

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం చెరువుపల్లి గ్రామంలో గత 16 సంవత్సరాలుగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కనుల పండగగా జరుపుకుంటున్నారు 16వ వార్షికోత్సవం సందర్భంగా నవరాత్రులు వేద పండితులతో పూజలు అందుకున్న గణపతి లడ్డును వల్లపు దాసు సైదులు రజిని దంపతులు తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ ఆశీస్సులు మాపై ఉండాలని అన్నారు ఈ ఉత్సవంలో కమిటీ సభ్యులు పాల్వాయి లచ్చయ్య, పాల్వాయి సాగర్, పాల్వాయి పెద్ద రాంబాబు, చిన్న రాంబాబు రామకృష్ణ సురేష్ తీగల చిన్న సైదులు మామిడి నాగయ్య మామిడి సైదులు జనార్ధన,శంకర్ నాగేందర్ రెవిడాల నాగేందర్, తదితరులు పాల్గొన్నారు



# పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న 21వ మాజీ వార్డ్ కౌన్సిలర్ పోలగాని కవిత బాలు గౌడ్
- లక్కీ డ్రా లో స్కూటీ పొందిన చిన్నారి సాన్వి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

స్థానిక పిఎస్ఆర్ సెంటర్ లోని పి ఎస్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ 21వ మాజీ వార్డ్ కౌన్సిలర్ పోలగాని కవిత బాలు గౌడ్ పాల్గొని మాట్లాడారు..గత కొన్ని సంవత్సరాలుగా సూర్యాపేట పట్టణంలోని పి ఎస్ ఆర్ సెంటర్లో వినాయకుడి పూజలు చాలా ఘనంగా జరుగుతాయి అన్నారు. ఈ సందర్భంగా స్కూటీ లక్కీ డ్రా నిర్వహించారు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రా లో సంతోష్ కుమార్ కుమార్తె చిన్నారి సాన్వి స్కూటీని గెలుపొందారు. ఈ సందర్భంగా స్కూటీ దక్కించుకున్న వారు సంతోష్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని దయవల్ల డ్రాలో స్కూటీకి గెలుపొందడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గుండు నరసింహ, ఉత్సవ కమిటీ సభ్యులు చెరుకు చంటి, పర్సి, మల్సూర్, నాగరాజు, రవి, మహేష్, సైదులు, నవీన్, ప్రేమ్, సాయి తదితరులు పాల్గొన్నారు.





# సూర్యాపేట లో ఘనంగా గణేష్ నిమజ్జనం శోభాయాత్ర

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

స్థానిక పూలసెంటర్ వద్ద భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వేదిక వద్ద శ్రీ వేదాంత భజన మందిరం 74 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన తొలి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభ యాత్ర ప్రారంభించిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.. ఈ సందర్భంగా వేదాంత భజన మందిరం వినాయకుని లడ్డూ వేలంపాటలు నిర్వహించారు.. బొడ్రాయి బజారు కు చెందిన కక్కిరేణి విజయ్ 2,20,000/- లకు వేలం పాడి లడ్డు దక్కించుకున్నారు... వారికి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.. తొలి గణపతి విగ్రహం కొలువుదీరిన వాహనాన్ని స్వయంగా నడిపి శోభయాత్రను ఉత్సాహంగా కొనసాగించిన జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని అన్నారు. శోభాయాత్రలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజి ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజి మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వ్యాపారులు,మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# కన్నుల పండువగా ప్రతిభ కళాశాల గణనాధుని నిమజ్జనం కార్యక్రమం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

గణనాథుని ఆశీస్సులతో ఎటువంటి ఆటంకాలు లేకుండా తమ కళాశాల విద్యార్థులు వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ప్రతిభా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కందిమల్ల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో ఆలరించారు. నిమజ్జన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కత్తురోజు సత్యంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు



# బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేయింట్ మదర్ థెరిసా సేవా అవార్డు ప్రధానోత్సవం

చైర్మన్ దుర్గం కరుణ శ్రీ కోశాధికారి దుర్గం ప్రభాకర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

శాంతినగర్, సూర్యాపేట నందు భారత రత్న సేయింట్ మదర్ థెరిసా రాష్ట్ర అవార్డు ను వివిధ రంగాలలో ప్రముఖులకు సేవా అవార్డులను బేతెస్థ ఆధారము (ట్రస్ట్) ద్వారా చైర్మన్ దుర్గం కరుణ శ్రీ,ట్రస్ట్ కోశాధికారి దుర్గం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మీసాల సైదులు శాలువా, మెమంటో, సర్టిఫికెట్ లను 60 మందికి బహుకరించారు. ఈ సందర్భంగా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో సామాజిక సేవలు అందించిన ప్రముఖులకు బెతెస్త ఫౌండేషన్ ద్వారా శాలువాతో సత్కరించి మెమొంటో బహుకరించి సర్టిఫికెట్ ప్రధానం చేయడం అభినందనీయమని స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పేద ప్రజలకు పలు రకాల సేవా కార్యక్రమాలు చేయాలని తెలియజేశారు. అవార్డ్స్ పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా బిషప్ సి. హెచ్. సల్మాన్ రాజు, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు ,రెవ. డా. పి. జాన్ మార్క్, చార్లెట్ ఆనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు, దైవాసేవకులు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**దేవరకొండ నీలగిరి వార్త**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ మండలంలోని గొట్టిముక్కల పాఠశాలలో పనిచేస్తున్న ఆర్ . బాలోజీ నాయక్ కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. ఈ సందర్భంగా శుక్రవారం నల్లగొండలో జిల్లా రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతులమీదుగా అవార్డును తీసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తనను మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.బి రాథోడ్ అభినందనలు తెలియజేశారు.

# టీచర్స్ డే సందర్భంగా ఆకుల రజిని కి ఘనంగా సన్మానం

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్**

టీచర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక అంగన్వాడి కేంద్రం 5 టీచర్ ఆకుల రజని ని కేంద్రం పరిధి లోని తల్లిదండ్రులు ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగ పిల్లల తల్లిదండ్రులు జక్కుల మురళి మౌనిక మాట్లాడుతూ మా పిల్లలకు చక్కని క్రమశిక్షణ విద్యాభ్యాసం ను అందించిన ఉపాధ్యాయురాలు ఆకుల రజని గారిని సన్మానించుకోవటం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపినారు ఈ కార్యక్రమంలో తల్లి తండ్రులు వెంకటేష్ మౌనిక. కావ్య మౌనిక స్పందన ఆయా సైదాబీ పాల్గొని పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టినారు



# గణేష్ నిమజ్జనం బందోబస్తు పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

### గణేష్ శోభాయాత్ర నిమజ్జనం ప్రక్రియలను కమాండ్ కంట్రోల్ ద్వారా పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

గణేష్ శోభాయాత్ర నిమజ్జనం సంబంధించి జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ సద్దలచెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటుచేసిన నిమజ్జనం ప్రదేశాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. సద్దలచెరువు వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పట్టణంలో జరుగుతున్న శోభాయాత్రను పరిశీలించారు. అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జనం ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సద్దలచెరువులో పడవ లో ప్రయాణించి గజఈతగాల్లు అప్రమత్తంగా ఉండాలని తెలిపినారు, క్రేన్ సామర్థ్యాన్ని పరిశీలించారు ఎప్పటికప్పుడు క్రేన్ యొక్క స్థితిగతులను పరిశీలించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఉత్సవ కమిటీలు, యువత ఆదర్శంగా ఉండి నిమజ్జనం పూర్తిచేసుకుని ఎలాంటి అవరోధాలకు వెళ్లకుండా గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా ఇండ్లకు చేరాలని కోరారు. ఎస్పీ వెంట సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, పట్టణ సీఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, మున్సిపాలిటీ శానిటరీ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది ఉన్నారు





# విద్యతోనే సమాజ మార్పు

### పాడేరు బీవీకేలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

ఉపాధ్యాయులు కేవలం జ్ఞానాన్ని బోధించే వారే కాదు వారు సమాజానికి మార్గదర్శకులు భవిష్యత్తు పౌరులను తీర్చిదిద్దే వారని భారతీయ విద్యా కేంద్రం విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల పాడేరు ప్రధాన ఉపాధ్యాయులు ఏవై ఆచారి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బి వి కే పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆ పాఠశాల కరస్పెండెంట్ టి బాబురావు డి సి చైర్మన్ ఎం సూర్య నారాయణ నాయుడు ముఖ్య అతిథులుగా విచ్చేశారు ఈ సందర్భంగా బాబురావు, సూర్యనారాయణలు మాట్లాడుతూ విద్యా లేకుండా ఏ సమాజం ముందుకు సాగదని, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఒక మార్గదర్శకత్వపు దీపంలా ప్రకాశించాలని నేటి విద్యార్థులు రేపటి పౌర సమాజాన్ని తీర్చిదిద్దబోతున్నారని వారి భవిష్యత్తు లోకం వారి విలువలు ఆలోచనలు విధానం అన్ని గురువుల బోధన మీదే ఆధారపడి ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సత్కరించుకొని వారికి పాద పూజ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా గోమాత పూజ

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.**

.శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లొ శుక్రవారం సందర్భంగా ఉదయం గోపూజ కార్యక్రమం జరిగినది. అనంతరం శ్రీ గోదా వేణుగోపాల భజన బృందం చే భజన కార్యక్రమం జరిగినది. గోపూజ కు సహకరించిన భక్తులు ములుగు భాస్కర్ వీణ దంపతులు,జూలకంటి ఉపేందర్ మమతా దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారిఎంపీ లక్ష్మణరావు, మరియు కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా. సురభి సైదులు. సైదేశ్వర రావు. సత్యనారాయణ. వీరస్వామి. వెంకన్న. మరియు అనసూర్యమ్మ. పుష్ప. అరుణమ్మ. రమాదేవి. సత్యవతి. పద్మ. ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,



# పోతుగంటి వీరాచారికి రాష్ట్రస్థాయి మదర్ థెరీసా మెమోరియల్ అవార్డ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

శాంతినగర్ బెస్తత చర్చి ఆవరణలో లో మానవతవాది నోబెల్ శాంతి పురస్కార గ్రహీత మదర్ థెరిసా వర్ధంతిని పురస్కరించుకొని, వివిధ రంగాలలో నిష్ణాతులైన సమాజ సేవకులను గుర్తించి సన్మానించారు . ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన న్యూ లైఫ్ స్వచ్ఛంద సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కవి, రచయిత,సామాజిక కార్యకర్త సాహితీరత్న, డాక్టర్ పోతుగంటి వీరాచారిని బెస్తత ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ దుర్గం ప్రభాకర్, కరుణశ్రీ , పాస్టర్లు సాల్మన్ రాజ్ చేతుల మీదుగా శాలువతో,మెమోటో ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జలగం జేమ్స్, యాకూబ్, డేవిడ్ నాయక్, వలపట్ల దయానంద్ మరియు స్వచ్ఛంద సంస్థల అధ్యక్ష కార్యదర్శులు జిల్లాలోని పాస్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ ఈ పురస్కారంతో మరింత బాధ్యత పెరిగిందని మరెన్నో సేవా కార్యక్రమాలు పాల్గొంటానని, పురస్కారాన్ని అందజేసిన బెస్తత ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ దుర్గం ప్రభాకర్, కరుణ శ్రీ, మీసాల సైదులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీరాచారిని కవి మిత్రులు,బంధు మిత్రులు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అభినందించారు.




# నాణ్యమైన పనులతో సమర్థవంతమైన సేవలు అందించాలి

### ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 5:**

నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలోని 57వ డివిజన్ లో కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రమణగుట్ట, వికలాంగుల కాలనీ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. త్రాగునీరు, విద్యుత్, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్లు, ఖాళీ ప్రాంతాలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను చూసి చెత్త పేరుకొని పోకుండా ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని అధికారులకు ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వికలాంగుల కాలనీలో శిధిలావ్యస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాలను పరిశీలించారు. అక్కడే వున్న ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల భవనం ను తొలగించి మొత్తం స్థలంలో ఆధునికమైన ప్లే స్కూల్, అంగన్వాడి కేంద్రం, పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేయడానికి, కొత్త భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ఇంగ్లీషు మీడియంలోని స్థానిక పిల్లలకు విద్యా బోధనకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని అన్నారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై ఆయిల్ బాల్స్, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ ప్రైవేటు ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా స్థానిక కార్పోరేటర్ రఫిదా బేగం ముస్తఫా, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాయ్ బాయ్ గణేశ

### జగన్నాధపురంయాదవ సంఘం సేన యూత్ ఆధ్వర్యంలో ఘనంగాగణేష్ నిమగ్న శోభాయాత

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 5**

మునగాల: మండలపరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ఘనంగా శోభాయాత్ర గణేష్ నిమగ్న శోభాయాత్రలో గ్రామ చెరువులో ఏసుకొని ప్రశాంతమైన వాతావరణంలో చిన్నపిల్లలు గాని ఆ పరిధిలోకి రాకుండా చూసుకోవాలనిఆ కమిటీ సభ్యులు చూసుకోవాలని తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించి చిన్నపిల్లలని దూరంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు.

యాదవ్ సంఘం సేన యూత్ అధ్యక్షులు దాసరి సైదులు లడ్డు వేలంలో పాల్గొన్నారు పాల్గొన్నారు బొల్లం సత్యనారాయణ బొల్లం ఎల్లయ్యబొల్లం అంజయ్య బొల్లం సైదులుబొల్లం రవి మండాది ఆంజనేయులు.ఎస్కే సయ్యద్ జానీఖతిజా బేగం ఎస్కే సైదాబీ'షేక్ మదర్ సాహెబ్ భీమ బోయిన లింగయ్య దైద మన్సూర్ 'సీమఅంజయ్య గ్రామసర్పంచులు వాడు నెంబర్లు గ్రామం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండలో ఘనంగా శోభయాత్ర నిమజ్జనం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఘనంగా జరిగింది. పట్టణంలోని మొట్టమొదటి వినాయక మండపం పాత రామాలయం నుండి బయలుదేరిన విఘ్నేశ్వరునికి పట్టణ పుర ప్రముఖులతో కమిటీ సభ్యులు పూజలు నిర్వహించి నిమజ్జన శోభయాత్రను ప్రారంభించారు. శోభయాత్ర పాత పోలీస్ స్టేషన్ గాంధీ బజార్ నుండి ఎమ్మార్వో కార్యాలయం బస్టాండ్ నుండి బయలుదేరి భీమనపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. శోభయాత్రను చూడడానికి అశేషంగా భక్తులు హాజరై తిలకించారు. భక్తులు నృత్యాలు పాటలతో పట్టణ పురవీధుల గుండా బాయ్ బాయ్ గణేష్ అంటూ సాగనంపారు. గాంధీ బజార్ వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూలతో స్వాగతం పలికి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో పట్టణ పురప్రముఖులు ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**



మండల కేంద్రం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మండల స్థాయి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శెట్టి.సుందర్రావు మండల విద్యాశాఖ అధికారి-2 గంజాయి గెన్ను బదిలీలో అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి-2 బీబీ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఇటీవల కాలంలో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు పి విలియం కేరి, రజిత, ఎన్ గోపాలరావు, పి ధనుర్జై , జి ఈశ్వరరావు ఉపాధ్యాయులకు పదవి విరమణ సన్మాన అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మండలంలో సుదీర్ఘకాలంలో పని చేసిన సీనియర్ ఉపాధ్యాయులు చక్కటి సేవలు అందించిన ఉపాధ్యాయులను గుర్తించి 16 మందికి సన్మానించి మెమొంటోలను మండల విద్యాశాఖ అధికారి చే అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి ఎస్ అప్పలరాజు జిల్లా కార్యదర్శి ఎస్ కన్నయ్య, కే రఘునాథ్ ముఖ్య ప్రసంగము చేస్తూ ఉపాధ్యాయులు సమాజానికి మూల స్తంభం లాంటివారని దేశానికి ప్రగతి పథంలో నడిపించడంలో కీలక పాత్ర వహిస్తున్నారని తెలియ చేశారు. ప్రస్తుత కృత్రిమ మేధస్సు యుగంలో ఉపాధ్యాయులపై మరింత భారం జరిగిందని దానికి మించి మేధస్సును అందించడం ఉపాధ్యాయులకు నవయుగం వైపు నడిపిస్తుందని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అజ్ఞానం అంధకారంలో చీకటిని వెలిగించే గొప్ప వ్యక్తి అని, సమాజానికి కీలకపాత్ర వహిస్తున్నారని చెప్పారు. ప్రస్తుత కాలంలో ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేస్తూ దేశానికి సంపూర్ణత అక్షరాస్యత వైపు నడిపించాలని కోరారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను కొనియాడుతూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా పాటలు, శ్లోకాలు పద్యాలు, హాస్య కథలు, గిరిజన సంప్రదాయం నృత్యమైన దింసాతో ఉరుతలూగించారు.



# సమాజ మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులు

## - రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో పూర్వ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకుని గురు పూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఈవో వాసంతి, తదితరులు పూలమాలలు వేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ విద్య ఇచ్చిన గొప్ప అవకాశం తోనే ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులే తనను ప్రభావితం చేశారని అన్నారు. పాఠశాల నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు తన ఉపాధ్యాయులు, అధ్యాపకుల బోధనలతో తీర్చిదిద్దడం వల్లనే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. జిల్లాలో 1,45,294 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండడం చాలా గొప్ప విషయం.. అభినందనీయమని అన్నారు. కొన్ని జిల్లాల్లో చదువుకునే వారి సంఖ్య తక్కువ శాతం ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడానికి గల కారణాలను గతంలో పరిశీలించిన అనంతరం జిల్లాలో దాదాపు 22 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులకు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ డిజిటల్ విద్యా బోధన విధానం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కొన్ని గ్రామాలలో వివిధ కారణాల వల్ల ఉపాధ్యాయుల సంఖ్య ఉన్నప్పటికీ విద్యార్థులు లేరని అన్నారు. శాసనమండలి సమావేశాలలో ఒకరోజు విద్య పైనే సమావేశం పెట్టామని, ఆ సమావేశంలో ముఖ్యమంత్రి సహా పాల్గొన్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. విద్యారంగంలో మనం చేయాల్సిన కృషి ఇంకా ఎంతో ఉందన్నారు. సమాజం పట్ల ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమాజ లక్ష్యాలను చేరుకునే విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపడాలన్నారు. అభ్యసన పద్ధతులను ఉపాధ్యాయులు మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థమైనరీతిలో ఉపాధ్యాయులు బోధించాలన్నారు. స్ఫూర్తిగా నిలిచే ఉపాధ్యాయుల కథనాలను చదివి అదే నమూనాలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధనను అందించాలని కోరుకుంటామని అన్నారు. ఎంతోమంది ఉపాధ్యాయులు తమ ప్రభుత్వ పాఠశాలలకు సదుపాయాలు, విద్యార్థులకు సహాయం చేస్తుండడం చూస్తుంటామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గ నిర్దేశకుడిగా, సలహాదారుగా వ్యవహరించాలని కోరారు. విద్యారంగానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు విజయవంతంగా అమలు కావాలన్నారు. జిల్లాలో సైన్స్ ఫెయిర్ బాగా జరుగుతున్నాయని, గతంలో మాదిరిగానే సృజనోత్సవం కార్యక్రమాలను తిరిగి ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన నిర్వహించాలని సూచించారు. సృజనోత్సవం కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి దోహదపడుతుందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిచిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జీవితంలో అనుకున్న లక్ష్యం సాధించడానికి, ఎదగడానికి విద్యనే సహాయపడుతుందని అన్నారు. దేశానికి ఐఏఎస్, ఐపీఎస్, అధికారులు, వివిధ రంగాల వారిని అందించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులు ఒక్క విద్యారంగంలోనే కాకుండా ప్రభుత్వం



నిర్దేశించిన కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. తన దృష్టిలో ప్రతి టీచర్ బెస్ట్ యేనని, ఆర్డినరీ టీచర్ అంటూ ఎవరు ఉండరని అన్నారు. తాను వచ్చినప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను చూస్తున్నానని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత ప్రతిభను గుర్తించి వారిని ముందుకు నడిపేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. విలువలు కలిగిన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక దేశం అభివృద్ధి చెందటం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏదైతే బోధిస్తారో అది గుర్తుండి పోతుందన్నారు. ప్రతి టీచర్ ఏదో ఒక విషయంలో గొప్పగా ఉంటారని అందుకే ప్రతి టీచర్ ఉత్తములేనని పేర్కొన్నారు. సమాజం బాగుపడాలంటే అది ఉపాధ్యాయుల కృషితోనే సాధ్యమని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతి మాట్లాడుతూ పాఠశాల విద్యలో హనుమకొండ జిల్లా ముందుందని అన్నారు. జిల్లాలో 873 పాఠశాలలు ఉన్నాయని, ఒక లక్షకు పైగా విద్యార్థులు అభ్యసిస్తున్నారని తెలిపారు. విలువలతో కూడిన భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యారంగంలో దేశంలోనే జిల్లాకు మంచి స్థానంలో నిలబెట్టే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో 45 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించామని, 500 వరకు ప్రవేశాలు జరిగాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రవేశాలు పెరగనున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల పురోగతికి జిల్లా కలెక్టర్ అందిస్తున్నారని అన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అనుకున్న వాటికంటే ఎక్కువ అడ్మిషన్స్ రావడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రగతి వివరాల నివేదికను వివరించారు. సమావేశం అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 55 మంది ఉపాధ్యాయులను డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , డీఈఓ వాసంతి శాలువాలు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని తెలియజేస్తూ పలువురు ఉపాధ్యాయులు స్ఫూర్తి గీతాలను ఆలపించారు హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ విద్యార్థినులు చేసిన స్వాగతం నృత్యం ఆకట్టుకుంది. ఈ సమావేశంలో మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానసరాంప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, పాఠశాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కు తరలిన జిపిఓలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లాకు సంబంధించి గ్రామ పంచాయతీ పాలన అధికారులు( జిపిఓలు) నియామక పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకునేందుకు శుక్రవారం హైదరాబాద్ కు తరలి వెళ్లారు. హైదరాబాద్ లో నియామక పత్రాలను స్వీకరించేందుకు హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం నుండి జిపిఓల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి 110 మంది జిపిఓ లు మూడు బస్సుల్లో హైదరాబాద్ కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలనాధికారి గౌరీ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్లో గురుపూజోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కరీమాబాద్ ప్రాంతంలోని న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్లో గురుపూజోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారని, పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ప్రారంభించి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రారంభోపన్యాసం చేశారు, శ్రీధర్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితంలోని కొన్ని ముఖ్య ఘట్టాలను విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎదుగుదలకు ప్రధాన పాత్ర పోషించేది ఉపాధ్యాయులే అన్నారు, దేశాభివృద్ధికిఉపాధ్యాయులే ప్రధానము అన్నారు. అలాగే తన చిన్నప్పటి గురువులను తలుచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు విద్యార్థి ఎదుగుదలకు ఉపాధ్యాయులు చేసే కృషిని కొనియాడారు తదనంతరం విద్యార్థినీ విద్యార్థులు తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారని వారు తెలిపారు.



# న్యూ లక్ష్మీపురంలో కొత్త కిరాణా షాప్ ప్రారంభం

ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 5.

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో కోల్డ్ స్టోరేజి దగ్గర షేక్ మీరాబీ నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణా షాపును రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు అనంత రెడ్డి, వాకదాని కన్నయ్య, ఊరుకొండ రాజు, కొమ్ము ఉపేందర్, కొట్టే శ్రీనివాసరావు, రామ్ ప్రసాద్, వెలటూరి మైసయ్య, లింగా రెడ్డి, ఖాసీం బాబు, ఉదయ్ రాజు, రఫీ, బట్టు బసవయ్య, మల్ల నరసింహారావు, యలమద్ది ప్రశాంత్, రచ్చ ఉపేందర్, షేక్ ఐఫ్, కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.



# న్యూ లక్ష్మీపురంలో హిందూ ముస్లిం ఐక్యతకు అద్దం

ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 5.

ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంలో ముస్లిం యువకుడు సయ్యద్ రిజ్వాన్ స్వయంగా ముందుకు వచ్చి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హిందూ%-%ముస్లింలు కలిసి పాల్గొన్న ఈ కార్యక్రమం గ్రామంలో సోదరభావానికి నిదర్శనంగా నిలిచింది. “మనమంతా మనుషులమే, మానవత్వమే మతం” అని చూపించిన రిజ్వాన్‌పై గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



# కివి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కు గురు బ్రహ్మ అవార్డు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

SRF ఎక్సలెన్స్ అవార్డ్స్ లో జి సతీష్ మూర్తికి గురుబ్రహ్మ అవార్డు ప్రధానం ఎస్సార్ ఫౌండేషన్ గత 25 సంవత్సరాల నుండి విద్యా రంగంలో క్రీడలలో కళా రంగంలో అన్ని రంగాలలో చేస్తున్నటువంటి కృషికి, ప్రతిసంవత్సరం %౦౦ఎ% ఫలితాలలో అత్యున్నత ప్రతిభ కనబరుస్తున్న కరీమాబాద్ కివి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి కి గురు బ్రహ్మ అవార్డు రిటైర్డ్ ఐఏఎస్ ఎస్ శ్రీ జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో %ూ=ఖీ% ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ మహేష్ కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి ప్రధాన అధ్యాపకులు పాల్గొన్నారు.




# వనిత టీ స్టాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం కూడలిలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వనిత టీ స్టాల్ ప్రారంభించి టీ స్టాల్ నిర్వహకులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అభినందించారు. అందరికి రుచికరమైన టీ అందించి ప్రజల మన్ననలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పని చేస్తోందని తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా డ్వాక్రా సంఘాలకు బ్యాంక్ లింకేజి, వడ్డీ లేని రుణాలు అందించడం, మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ ప్లాంట్లు, పౌల్ట్రీ, డైరీ ఫామ్ లు, రైస్ మిల్లులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, భద్రతకు, ఆర్థిక సావలంబనకు పెద్ద పీట వేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, డీఆర్ డివో, తహసీల్దార్, ఎంపీడివో, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మోడీ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినందుకు

# బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దేశ ప్రజలకు నిత్యవసర సరుకులు తక్కువ ధరకు అందించాలని ఉద్దేశంతో (%+ూ%) నీ తగ్గించినందుకు బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కాశిబుగ్గ జంక్షన్ లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జీవిత ఆరోగ్య బీమా ప్రీమియం పై %+ూ% రద్దు చేస్తూ ప్రతి ఒక్కరికీ ఆరోగ్య, ఆర్థిక భద్రత అందుబాటులోకి తీసుకొచ్చింది. పాలు, పనీర్, మందులు, పాఠశాల సామగ్రి, వ్యవసాయ పరికరాలు ఎరువులు వంటి అవసరమైన వస్తువులపై 0% లేదా 5% %+ూ% - ఇది విద్యార్థులకు, రైతులకు భారీ ఉపశమనాన్ని కలిగిస్తుంది. టీవీలు ఫ్రిజ్లు ఏసీలపై %+ూ% ఇకపై కేవలం 18% మాత్రమే హోటల్ సినిమా టికెట్లు కేవలం 5% మాత్రమే - ఈ నిర్ణయం పండుగ వేడుకలను మరింత ఆనందంగా మార్చింది. సిమెంట్ పై 28% ఉన్న %+ూ% ఇకపై 18% మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కళకు ఇది శుభవార్త. ఈ నూతన సంస్కరణలు సాధారణ మరియు మధ్యతరగతి ప్రజల జీవితాన్ని బలపరచడమే కాకుండా రైతులను శక్తివంతం చేస్తూ, %మీవీజుం% కి మద్దతు అందిస్తూ, దేశాన్ని వికసిత భారత్ 2047 వైపు వేగంగా నడిపిస్తుంది. వీరితోపాటు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఎద్కెన నేరం చేస్తే కోర్టులో శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ ఏడాది జనవరి నెల నుండి ఆగస్టు మాసం వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ న్యాయ స్థానాల్లో జరిగిన ట్రయల్స్ కేసుల్లో నిందితులకు శిక్షలు పడటంలో కృషి చేసిన పోలీస్అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల అభినందన సభను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని నిందితులకు కోర్టులో శిక్షలు పడటంలో కృషి చేసిన జాయింట్ డిప్యూటీ డైరక్టర్, డిప్యూటీ డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, దర్యాప్తు అధికారులు, కోర్టు,ప్రాసెస్ విధులు నిర్వహించే పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనర్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గతంలో ఏన్నడూ లేని విధంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడిన శాతం పెరిగిందని. ఇది ఏ ఒక్కరి వలన జరిగిందని కాదని. ఏవరికి వారు వారికి అప్పగించిన విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించడం ద్వారా ఇలాంటి మెరుగైన ఫలితాలను రావడం జరిగిందని. కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది జరిగిన ట్రయల్ కేసుల్లో మొత్తం 16 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయని. ఇందులో 6 హత్య కేసుల్లో ఐదు కేసుల్లో యావజ్జీవ కారాగార శిక్ష పడగా,ఒక కేసులో పది సంవత్సరాల జైలు శిక్షను కోర్టు విధించగా,నాలుగు ఆత్యాచారం కేసుల్లో రెండు కేసుల్లో జీవితఖైదు, మరో రెండు కేసుల్లో ఇరువై సంవత్సరాల జైలు విధించగా, ఎస్టీ,ఎస్సీ మానభంగం కేసులో ఏడు సంవత్సరాలు, చోరీ మరియు ఇతర కేసులకు సంబంధించి ఐదు కేసుల్లో మూడు సంవత్సరాల చొప్పున జైలు విధించడం జరిగిందని. నిందితులకు శిక్షలు పడటం ద్వారా బాధితులను న్యాయం జరగడంతో పాటు కోర్టు, పోలీసులపై ప్రజలకు నమ్మకం గౌరవం పెరుగుతుందని. నేరస్తులకు పడటం కోసం పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంలో పనిచేయాల్సిన అవసరం వుందని. ఇందుకోసం ఇన్స్పెక్టర్ స్థాయి పోలీస్ అధికారిని కోర్టు మానిటరింగ్ అధికారిగా నియమించడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, వరంగల్ ప్రాసిక్యూషన్ ఆఫ్ జాయింట్ డిప్యూటీ డైరక్టర్ రాములు, సంగారెడ్డి జిల్లా ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరక్టర్ సత్యనారయణ ,సిసిఆర్బి ఏసిపి డేవిడ్ రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,సంతోషి,శ్రీనివాస్,వాసుదేవ రెడ్డి,పావని,రాజమల్లా రెడ్డి,దుర్గాబాయి,భరోసాకేంద్రం న్యాయధికారి నీరజ, ఇన్స్పెక్టర్లు శ్రీధర్,ముస్కా శ్రీనివాస్,రవికుమార్,కరుణాకర్, పుల్యాల కిషన్,ఎస్.ఐ నర్సింహరావుతో పాటు సిసిఆర్బి సిబ్బంది, కోర్టు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డ్సు పాల్గొన్నారు.




# విద్యార్థుల దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులు గురువులు

**గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.**

**ఆకుతోట ఫంక్షన్ హాల్ లో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవాలు**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తరగతి గదుల్లో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులు గురువులని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం లో భాగంగా వరంగల్ లోని ఆకుతోట ఫంక్షన్ హాల్లో శుక్రవారం మేయర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి లతో కలసి జ్యోతి ప్రజలను చేసి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ విద్యతోపాటు విలువైన జ్ఞానాన్ని నేర్పించేది గురువులని అన్నారు. బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర గురువుల స్థానం ఎంతో తెలియజేస్తుంది అన్నారు. ఒక విద్యార్థి జీవితాన్ని మారుస్తుంది చదువు కాదు చదువు నేర్పించే గురువు అని అన్నారు. తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే గురువుల మనకు జీవితం బోధిస్తారు అన్నారు. గురువు లేకుండా సమాజానికి మార్గం ఉండదని వారి జీవితాలే విద్యార్థులకు బోధనలుగా నిలుస్తాయని, గురువుల సేవలు ఎన్నటికీ మరువలేమని తెలిపారు. గురువుల తయారు చేస్తున్న విద్యార్థులే రేపటి డాక్టర్లు ఇంజనీర్లు శాస్త్రవేత్తలు నాయకులు దేశ సేవకులను అన్నారు.విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యా విధానంలో ఎన్నో వినూత్న మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఉపాధ్యాయుల నియామకం చాళ్లల్లో మౌలిక సదుపాయాల కల్పన చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వెంటికన్నా ఎక్కువమంది పిల్లలు ఉన్న 571 గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. నాణ్యమైన భోజనం, యూనిఫామ్ లు, కొత్త డైట్ మెనూ, విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా పేదలందరికీ ఒకే చోట అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయల వ్యయంతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తూ కొత్త విద్య యుగానికి నాంది పలుకుతున్నట్లు అన్నారు. డైట్ చార్జీలను, కాస్మెటిక్ చార్జీలను పెంచడం జరిగిందని గుర్తు చేశారు .



అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావితరాల నిర్మాతలు. వారి చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. మంచి సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు. ప్రతిభావంతులుగా మనందరినీ తీర్చిదిద్దిన గురువులను ఈరోజు స్మరించుకోవడం చాలా ఆనందాన్నిస్తుందని పేర్కొన్నారు. గతంలో టెక్నాలజీ అంతంత మాత్రంగా ఉండేది ప్రస్తుతం టెక్నాలజీ ఉపయోగించి ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా పిల్లల అటెండెన్స్ తో పాటు ఉపాధ్యాయుల అటెండెన్స్ కూడా ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని, దీనివల్ల పారదర్శకంగా విద్యాబోధన అందించవచ్చని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధనలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంపొందించుటకు ప్రతి స్కూళ్లలో కంప్లైంట్స్ బాక్స్ తో పాటు ఆరోగ్య రక్ష కార్డులను ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండుటకు ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దీని ఆధారంగా విద్యార్థుల పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ గౌరవ మర్యాదలు నేర్పేవారు టీచర్లేనని, అలాంటి క్రమశిక్షణ తో విద్య బోధన అందించే టీచర్లను ఉత్తమ టీచర్లుగా ఎంపిక చేసి వారికి అవార్డులు అందించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ విద్య ఇచ్చిన గొప్ప అవకాశం తోనే ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు.

జన్మిఇచ్చిన తల్లిదండ్రులకు ఎంత ప్రాముఖ్యత ఉంటుందో ఉపాధ్యాయులకు అంతకంటే రెట్టింపు గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించినట్లయితే ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య పెరుగుతుందన్నారు. విద్య క్రమశిక్షణ సంస్కారం నేర్పేది గురువులని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్య బోధన జరగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 25 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసురున్నారని తెలిపారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నేడు ఈ స్థానంలో ఉండడానికి కారణం విద్యను అందించిన గురువులేనని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ3 గారి జీవిత చరిత్ర మనందరికీ ఆదర్శం అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని, ఉపాధ్యాయుల పిల్లలు ప్రభుత్వ పాఠశాల్లో విద్యాభ్యాసం చేసినట్లయితే విద్య పై నమ్మకం కలిగి పిల్లల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంగ్లీష్ మీడియం బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల హాజరు శాతం పెంచుటకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని దీనికి ఉపాధ్యాయ సంఘాలు బాధ్యత వహించాలని కోరారు.అనంతరం వరంగల్ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 62 మందిని అతిథుల చేతుల మీదుగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఈఓ రంగయ్య నాయుడు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహేంద్ర విగ్నేశ్వర వినాయకుడి నిమజ్జనం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని 33 వ డివిజన్ చిన్నబ్రిడ్జి రోడ్ మేదరివాడ మహేంద్ర విగ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా తొమ్మిది రోజులపాటు మహేంద్ర విగ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజలు, ఉత్సవాలు, మహా అన్నదానం కార్యక్రమాలు నిర్వహించి చివరిరోజున లడ్డు వేలం పాట నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు శేర్ల సురేష్, ప్రధాన కార్యదర్శి దీకొండ రాజు, కోశాధికారి శేర్ల సాంబయ్య, ప్రచార కార్యదర్శి తమ్మినేని రాజేష్, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు అనుమనగండ్ల రాజశేఖర్ ముఖ్య సలహాదారు మిట్టా నర్సింగ్ గౌడ్ భక్తులు తదితరులు పాల్గొనగా ఊరేగింపు చేసి నిమజ్జనం చేశారు.



# ఉత్తమ ఉపాధ్యాయుడిగా ధర్మ

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

విద్య బోధనలో చిన్నారుల ప్రగతికి తోడ్పాటునందిస్తున్న ఉపాధ్యాయుడు ధర్మ ఉత్తమ ఉపాధ్యాయుడిగా సత్కారాన్ని అందుకున్నారు. కంద్రుం పంచాయతీ జాకరవలస మండల పరిషత్తు ఉపాధ్యాయుడిగా ఈయన విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రం పాడేరులో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ , మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి చేతుల మీదుగా సత్కారాన్ని పొందారు. అనంతరం జ్ఞాపిక, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విధి నిర్వాహణలో అంకితభావంతో గిరిజన చిన్నారుల ప్రగతికి శాయశక్తుల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయిన ఆయనకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.



# నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద.**

**చిన్న వడ్డేపల్లి ప్రాంతం లో నిమజ్జన ప్రక్రియను ప్రారంభించిన మేయర్, జిల్లా కలెక్టర్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద లు తెలిపారు.శుక్రవారం వరంగల్ పరిధి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద టెంకాయ సమర్పించి నిమజ్జనాన్ని మేయర్ కలెక్టర్ లు సంయుక్తం గా ప్రారంభించారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరిగిందని ఇందుకోసం పది రోజుల ముందుగానే రూ. 1కోటి 20 లక్షలు కార్పొరేషన్ ద్వారా కేటాయించి వివిధ శాఖల సమన్వయంతో పనిచేసేలా ప్రతి డిపార్ట్మెంటును సమన్వయం చేసుకుంటూ లైటింగ్ ఏర్పాట్లు, సివిల్ పనులు, క్రేన్ల ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి నిమజ్జన ప్రాంతం (పాయింట్)లో కార్పొరేషన్ ద్వారా నోడల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని పూర్తిస్థాయిలో నిమజ్జనం అయ్యే విధంగా వారు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటారని నిమజ్జన ప్రాంతంలో మత్స్యశాఖ ద్వారా గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, ఇరిగేషన్ అధికారులను కూడా అందుబాటులో ఉంచామని కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ లో ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని, పోలీస్ ఇరిగేషన్ మైన్స్ ఫిషరీష్ కార్పొరేషన్ తో సహా అన్ని విభాగాల అధికారుల సమన్వయం తో అత్యంత భక్తి శ్రద్ధలతో పండగ వాతావరణం లో నిమజ్జనం శనివారం మధ్యాహ్నం వరకు జరుగుతుందని సాంప్రదాయం గా చిన్న వడ్డేపల్లి చెరువులోని నిమజ్జనాన్ని ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందని, నిమజ్జనం సందర్భంగా టెంకాయ సమర్పించి ప్రారంభించడం జరిగిందని మేయర్ తెలిపారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ నగరంలోని ప్రధాన 17 చెరువులలో 6500 విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేయుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చిన్న వడ్డేపల్లి చెరువులోనే 4000 విగ్రహాలు వచ్చే అవకాశాలు ఉన్నందున ఏడు క్రేన్లు ఏర్పాటు చేసి షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని అన్నారు. ఉర్సు గుట్ట చెరువులో వెయ్యి విగ్రహాల వరకు, గురజాల చెరువు నర్సంపేటలో, పర్వతగిరి చెరువుల్లో నిమజ్జనంకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఒక క్రేన్ కి మూడు షిఫ్ట్ లలో 30 మంది ఇరిగేషన్ అధికారులను చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలను స్పెషల్ ఆఫీసర్లను నియమించి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ విగ్రహాలు నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద ఇరిగేషన్ , పారిశుద్ధ్య, మత్స్యశాఖలకు చెందిన సిబ్బంది మూడు షిఫ్ట్ లలో పని చేస్తారన్నారు. 71 గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్ నియంత్ర జరిగేలా శాఖ సహకారంతో చర్యలు తీసుకుంటున్నాను అన్నారు. ఫిషరీస్, ఇరిగేషన్, పోలీసు, రెవెన్యూ , బల్దియా అధికారుల తో పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని శనివారం ఉదయం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశం ఉందని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు



జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో ఏడు క్రేన్లను నిమజ్జనానికి అందుబాటులో ఉంచామని వరంగల్ పరిధికి సంబంధించి సుమారు వెయ్యి విగ్రహాలు నిమజ్జనానికి ఇక్కడికే వస్తాయని అధికారులు సిబ్బందికి షిఫ్టుల వారీగా విధులను కేటాయించడం జరిగిందని రాత్రి వేళలో కూడా నిమజ్జనం జరుగుతుందని కావున అధికారులు కూడా అందుబాటులో ఉంటారని రాత్రి మొత్తం కూడా నిమజ్జనం కొనసాగుతుందని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు సురేష్ జోషి, కావేటి కవిత బస్వరాజు కుమారస్వామి, డి సి పి.షేక్ సలీమా,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏ సి పి శుభం,ఇరిగేషన్ బల్దియా ఈ ఈ లు కిరణ్ భీమ్ రావు ఎం హెచ్ ఓ డా.రాజేష్ ట్రాఫిక్ ఏ సి పి సత్యనారాయణ తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు కరీమాబాద్ గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న ఏ ఎస్ పి శుభం ప్రకాష్, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గణపతి నవరాత్రుల సందర్భంగా నిమజ్జన కార్యక్రమంలోఉర్సు చెరువులో గణేష్ విగ్రహాన్ని తిప్పలో పోయి నిమజ్జన చేస్తున్న ఏసిపి శుభం ప్రకాష్ 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సీఐ బొల్లం రమేష్ మహానగర పాలక సంస్థ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి డిఎం



# కమాండ్ కంట్రోల్ నుండి శోభాయాత్రను పరిశీలించిన సీపీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గణేష్ నిమజ్జనం మరి శోభాయాత్రకు సంబంధించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను, నిమజ్జన ప్రాంతాలు, శోభాయాత్ర నిర్వహించే మార్గాలలో ప్రస్తుత స్థితిగతులపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతి సింగ్ శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షించారు. నిమర్జనం శోభాయాత్ర కై ఏర్పాటు చేసిన 583 సీసీ కెమెరాలకు సంబంధించిన దృశ్యాలను కమాండ్ కంట్రోల్ ద్వారా పోలీసులు తిలకిస్తారని సిపి పేర్కొన్నారు.



# ప్రజాపంథా నుండి సిపిఐలో చేరిన నాయకులు

నీలగిరి వార్తఉమ్మడి జిల్లా ప్రతినిధి....

కామారెడ్డి జిల్లా లింగంపేట మండలంలోని మోతే గ్రామంలో ప్రజా పంథా పార్టీ నుండి సిపిఐ పార్టీలో చేరిన ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి బాలరాజు, మరియు పార్టీ కార్యకర్తలు , ఈరోజు మోతే గ్రామంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య వారిని సాధారణంగా ఆహ్వానిస్తూ పార్టీలు చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి భౌతిక పరిస్థితికి. అనుకూలంగా భారత దేశంలో ఎర్రజెండాలు ఐక్యం కావడానికి మనమంతా కృషి చేయాలని అట్లాగే ప్రజల పక్షాన వారి సమస్యల సాధన కోసం నిలబడి పోరాడాలని అన్నారు. ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ విధానాలకు అనుకూలంగా వివిధ ప్రజా సంఘాల్లో పనిచేస్తామని ఈరోజు చేరిన బాలరాజు మరియు మిగతా కార్యకర్తలు తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్, పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో సిపిఐ పార్టీ కలిసి వచ్చే వారితో ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తాదని కనుక మనమంతా కమ్యూనిస్టు పార్టీ విధానాలకు లోబడి పార్టీ ఆదేశాలతో ప్రజా సమస్యల మీద కలిసి పోరాడుదాం అని మీ అందరికీ సిపిఐ పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ తరఫున విప్లవ స్వాగతం తెలుపుతు న్నాం, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సాయ గౌడ్ ,రాజేశ్వర్ , పాల్గొన్నారు



# కమ్యూనిటి భవన నిర్మాణనికి భూమి పూజ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ మహెూత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలసి భూమి పూజ నిర్వహించారు ఇచ్చట చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామస్వామి మూడపల్లి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# గోపాలరావుపల్లి గ్రామంలోని దాస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి





రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామంలోని దాస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మీరాల భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు ప్రత్యేక పూజలు చేసి వారిని ఘనంగా సన్మానించి ప్రత్యేక ఆహ్వానం పలికిన దాస్ అసోసియేషన్ యూత్ సభ్యులు ఎడ్ల అనిల్ జనగాం అరవింద్ ఎడ్ల దినేష్ తుడుం అభి మొలిగే అజయ్ గుండు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఐ. పంగడి వినాయకుడి లడ్డు వేలం పాట

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం 38 వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి నవరాత్రులు తొమ్మిది రోజులు కూడా ఎంతో అంగరంగ వైభవంగా భజన శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి విశిష్ట పూజలు అందుకున్న 38 కేజీల లడ్డు ప్రసాదం ని వేలం పాట నిర్వహించారు ఐ పంగిడి గ్రామస్తులు కోలా పవన్, కోలా సాయి రు 90,000 రూపాయలకు వేలంపాటిలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో చౌటుపల్లి శివ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# బీజేపీ వేములవాడ రూరల్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి





భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ నిత్యావసర వస్తువుల పై జీఎస్టీ భారాన్ని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ వేములవాడ మండల కేంద్రంలోని కోరుట్ల బస్టాండులో భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో అగ్రస్థానానికి అడుగులు వేస్తున్న ఈ తరుణంలో అగ్రరాజ్యమైన అమెరికా భారత దేశ ఎదుగుదలను ఓర్వక భారత దిగుమతులపై పన్ను శాతం పెంచుతూ మన ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేస్తున్న పరిస్థితుల్లో కూడా నరేంద్ర మోడీ పేద మరియు మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం జిఎస్టి పన్ను ను మరింత తక్కువ చేయడం శుభ పరిణామం అన్నారు అదేవిధంగా దేశ ప్రజలు స్వదేశీ వస్తూ వినియోగం చేయాలని తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ వనపర్తి పరశురాములు మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య కార్యదర్శులు మంద రాజేందర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ ఉప్పుల గౌతమ్ చింతకుంట గౌతమ్ బూత్ అధ్యక్షులు ఆది జలంధర్ సింగర వేణి హరీష్ చొప్పరి కరుణాకర్ ముష్కం సంజీవ్ సీనియర్ నాయకులు ఆవునూరి తిరుపతి గుండెల్లి వేణుగోపాల్ జంగిటి శ్రీనివాస్ దుద్దేటి వర్ధన్ మందా నిశాంత్ జయారపు పవన్ తదితరులు పాల్గొన్నారు

# గురువులను గౌరవించటం మన బాధ్యత

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సన్మానం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి







నవసమాజానికి ఉత్తమ పౌరులను అందించే పవిత్ర మైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి అహర్నిశలు శ్రమిస్తున్న గురువులకు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలు తెలియ జేస్తూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు చల్లా సత్తయ్య తంగుడిక కోటేశ్వర శర్మ కామరపు సాంబశివరావు సిద్దంశెట్టి రాజేశం తిరుపతి ఆనంద్ చారి కనపర్తి శ్రీనివాస్ మరియు ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న పొలాస రాజేందర్ మహిళా ఉపాధ్యాయులు రాపర్తి వాణి ఎలుగందుల సమత కొమురవెల్లి దీపిక ను ట్రస్టు సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు విశ్రాంత ఉపాధ్యాయులు తంగుడిక కోటేశ్వర శర్మ కామారపు సాంబశివరావు మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని దాదాపు ఐదు సంవత్సరాలుగా ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమని మమ్మల్ని గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందని మావంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటా అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ట్రస్టు సభ్యులు మధు మహేష్ డాక్టర్ బెజ్జంకి రవీందర్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ పాత సంతోష్ పొలాస రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సిద్ధి బుద్ధి వినాయక కళ్యాణ మహెూత్సవం

నీలగిరివార్తఉమ్మడి జిల్లా ప్రతినిధి...

కామారెడ్డి పట్టణ కేంద్రం పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీలోఅశేష భక్తజనుల మధ్య అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సిద్ధిబుద్ధి సమేత సంకష్టహరమహాగణపతి స్వామి వారి కల్యాణ మహెూత్సవం జరిగింది. శ్లో.సిద్ధిబుద్ధి ప్రదందేవం విద్యాజ్ఞాన ప్రదాయకమ్? కామారెడ్డి గణాధీశం వందే సంకష్టహారకమ్?అస్మత్ గురువరేణ్యులు,ప్రాతఃస్మరణీయులు వే.మూ,బ్ర.శ్రీ గంగవరం విజయాంజనేయ శర్మ గురు దంపతుల ఆశీస్సులతో.. ధార్మిక,ఆధ్యాత్మిక భక్తమహాశయులందరికి తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొలువైన శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో నిన్నటిరోజున అనగా తేది 04-09-2025 శ్రీ విశ్వావసు నామ సంవత్సర భాద్రపద శుద్ధ ద్వాదశి గురువార పర్వకాలములో లోక కల్యాణార్థము శ్రీ సిద్ధిబుద్ధి సమేత సంకష్టహరమహాగణపతి స్వామి వారి కల్యాణ మహెూత్సవము,ఛప్పన్ భోగ్ నివేదన,సోపాన మహామంగళ నీరాజనము,స్వామి వారి లడ్డూ వేలంపాట అశేష భక్తజనుల మధ్యలో బ్ర.శ్రీ గంగవరం ఆంజనేయ శర్మ గురువు ఆధ్వర్యములో అర్చకులు,ఆలయకమిటి,శ్రీ భవానీ గ్రహమండలేశ్వర స్వామి మహిళా సేవాసమితి సభ్యులు,గణపతి దీక్షాధారులు మరియు సమస్త భక్తుల సంపూర్ణ సహకారముతో అంగరంగ వైభవముగా జరిగినది.కల్యాణ మహెూత్సవ తదనంతరము భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగినది. ఈ యొక్క కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణ గణపతి ఆశీస్సులు పొందారు.



బ్ర.శ్రీ యజ్ఞసంపత్కుమార శర్మ,(ప్రధానార్చకులు)సెల్ -8885299917.ఆలయ కమిటి :1.సుతారి అంజయ్య (అధ్యక్షులు)సెల్:94419544942.బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి) సెల్:99510531813.బెల్దె విశ్వనాథం (కోశాధికారి)సెల్: 9848149611 మరియు కార్యవర్గ సభ్యులుపాల్గొన్నారు.

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని నిత్యవసర వస్తువులు ఎలక్ట్రికల్ వస్తువులు వంట వస్తువులు పై జిఎస్టి తగ్గించడాన్ని హర్షిస్తూ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలభిషకం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి సిగ్గు ఎగ్గు లేకుండా కేంద్ర ప్రభుత్వ నిధులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు రేషన్ బియ్యంలో ఇస్తున్నప్పటికిని కాంగ్రెస్ ప్రభుత్వం మేమే ఇస్తున్నమని డబ్బా కొట్టుకోవడం సిగ్గుచేటని అన్నారు మధ్యతరగతి కుటుంబానికి దృష్టిలో ఉంచుకొని ప్రపంచ దేశాలకు వనుకు పుట్టేలా జీఎస్టీ బారాన్ని తగ్గించి దేశీయ వస్తువులు కొనేలాప్రోత్సహించే విధంగా మోడీ నిర్ణయం స్వాగతిస్తున్నామని తెలియజేశారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ అతిపెద్ద దేశమైన భారత దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ప్రజల అవసరాలకు కనుగుణంగా జీఎస్టీ తగ్గించడం హర్షించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్ పిన్నింటి హనుమన్లు వాసం మల్లేశం యాదవ్ మెరుగు లక్ష్మణ్ కటకం శ్రీనివాస్ డాక్టర్ వెంకన్న జవ్వాజీ రాజశేఖర్ నాంపల్లి పరుశరాములు శేఖర్ బాబు వివేక్ రెడ్డి సాయి రేగుల శ్రీకాంత్ సత్యం గుడిసె మనోజ్ రాధిక మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# వేములవాడలో ప్రశాంతంగా కొనసాగుతున్న వినాయక నిమజ్జన వేడుకలు

## పరిశీలించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎస్పీ మహేష్ బి గితే

## గణనాథుడికి పూజలు ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన

## శుక్రవారం రోజున కూడ కొనసాగిన నిమజ్జన వేడుకలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో నిమజ్జనానికి



అధికారులు ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా శోభాయాత్రను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి పరిశీలించారు అనంతరం వినాయకుడికి పూజలు చేశారు నిమజ్జన స్థలం వద్ద అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల భక్తి గీతాలు ఇతర కళాకారుల మ్యాజిక్ షో భక్తులను అలరించింది పిల్లలు పెద్దలు ఆసక్తిగా తిలకించారు కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి ఆర్డీవో రాధాబాయి తహసిల్దార్ విజయ్ ప్రకాష్ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పోలీసులు రెవెన్యూ మున్సిపల్ సిబ్బంది ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేను రాజకీయ నాయకురాలిని కాదు ఉపాధ్యాయురాలినే

## ఉపాధ్యాయురాలిని అని చెప్పుకోవడమే నాకిష్టం

## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాడేరు తెదేపా ఇంచార్జి గిడ్డి ఈశ్వరి

అల్లూరి జిల్లాపాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

ఒక ఉపాధ్యాయురాలిగా తాను ఎంతో గర్వపడుతున్నానని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ పాడేరులో నిర్వహించిన గురుపూజ దినోత్సవం కార్యక్రమానికి కలెక్టర్ దినేష్ కుమార్ తో పాటు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో ఎవరికీ లేని గౌరవం, మర్యాద కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే లభిస్తుందన్నారు. తాను కూడా ఉపాధ్యాయ వృత్తి నుంచి రావడం అందులో ఉన్న అనుభవాలను తాను స్వయంగా అనుభవించానని చెప్పారు. గురువుగా ఉండే స్థానానికి అమితమైన గౌరవం ఉంటుందని అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నం పర్యటనలో గురుపూజోత్సవానికి ప్రాధాన్యత ఇచ్చానని చెప్పారు.ఎవరైనా నాకు అడిగినప్పుడు నేను రాజకీయరాలుని కాదని నేను ఉపాధ్యాయురాలనని మాత్రమే చెబుతానన్నారు. ఉపాధ్యాయురాలని అని చెప్పేందుకు తాను ఎంతో గర్వపడతానన్నారు. గిరిజన బిడ్డగా, మహిళగా అందులో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం ఒక అదృష్టంగా భావిస్తున్నానన్నారు. విద్యా ప్రగతిలో తాను కూడా 18, 19 సంవత్సరాల పాటు సేవనందించాలనే సంతోషం మిగిలింది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగనవాడి కార్యకర్తకు ఘన సన్మానం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం చోడవరం మండలం దామనాపల్లి గ్రామంలో అంగనవాడి కార్యకర్త రావాడ కామరాజు ను గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ బలిరెడ్డి సత్యారావు, గ్రామ పెద్దలు పాతాళం కాసు, బలిరెడ్డి సత్తిబాబు చేతులు మీదుగా ఆమెకు దుస్సాలుగా కప్పి పుష్పగుచ్చాలు అందజేశారు. గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుర్రు ఆంజనేయులు, చవితిన శ్రీనివాసరావు, బలిరెడ్డి గోవింద, కాసుల అప్పారావు తదితరులు పాల్గొని అంగన్వాడీ కార్యకర్త సేవలను గుర్తించి,ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సన్మానించారు. పలువురు చిన్నారులు గ్రామస్తులు, కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గంగాధర్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



మండలంలో గౌరీపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్లో సోషల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పివిజిఎన్ గంగాధర్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను జిల్లా కలెక్టర్ విజయకృష్ణ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతను మండల విద్యాశాఖ అధికారులు పాండురంగారావు, సింహాచలం, సహ ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినం దించారు.

## ఆటో-బస్సు ఢీ.. డ్రైవర్ కు స్వల్ప గాయాలు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని అప్పలరాజుపురం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు కల్లాల వద్ద ఆటో-బస్సు ఢీకొన్న సంఘటనలో డ్రైవర్కు స్వల్ప గాయాలయ్యాయి. సంఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా మాడుగుల మండలంలోని కేజే పురానికి చెందిన షేక్ బాజ్జి ఆటో మరమ్మతులు చేయించేందుకు శుక్రవారం ఉదయం సుమారు పది గంటల సమయంలో అప్పలరాజుపురం వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో పాడేరు వైపు వస్తున్న బస్సు మలుపు తిరుగుతుండగా ఒకదానినొకటి ఢీకొన్నాయని స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో ఆటో నుజ్జునుజ్జు అయింది. దీనిపై ఆటో డ్రైవర్ చీరికెడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే విజయరామరాజుపేట వద్ద వంతెన కూలిపోవడంతో బస్సులను సింగిల్ రూట్ వైపు మార్చారని సింగిల్ రూట్ కావడంతో నెమ్మదిగా వెళుతు మలుపు వద్ద బస్సు ఆరని కొట్టానని, డ్రైవర్ హియర్ బర్డ్స్ చెవిలో పెట్టుకుని ఫోను మాట్లాడుతూ వస్తూ బస్సును ఢీకొట్టాడని, డ్రైవింగ్లో సెల్ఫోన్ ఉపయోగించరాదని అడిగినందుకు తనపై చేయి చేసుకున్నాడని బస్సులో ప్రయాణికులు వీడియోలు తీసుకుంటే వాళ్లపై దౌర్జన్యం చేశారని ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు. బస్సులో ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు మలుపుల వద్ద నెమ్మదిగా వెళుతున్నానని అయినప్పటికీ తనను ఢీకొట్టిందే కాక తనపై చేయి చేసుకున్నాడని డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.



## చంద్రశేఖర గుప్తా జయంతి పురస్కరించుకొని పేపర్ బాయ్ ని సన్మానించిన వాసవి విజన్ క్లబ్ సభ్యులు

**నీలగిరి వార్త. ప్రతినిధి ఆగస్టు 5**

మార్కాపురం.వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ కలవకుంట్ల చంద్ర చంద్రశేఖర గుప్తా జయంతి వారోత్సవాల్లో భాగంగా వాసవి విజన్ క్లబ్ మార్కాపురం వారు ఆధ్వర్యంలో 4 వ రోజు మార్కాపురం పట్టణంలోని పుల్లయ్య సత్రం నందు పేపర్ బాయ్ పువ్వాడ రవికుమార్ ను దుష్యాల్వాతో సన్మానించి మిఠాయిలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గవర్నర్ గంగిశెట్టి కిరణ్ కుమార్ క్లబ్ సెక్రటరీ మోటు పోతుల కిషోర్ కుమార్ నారాయణ వెంకటేశ్వర్లు మానవతా సెక్రెటరీ అన్న రాము పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## వాస్తవ వరుస కథనాలు రాస్తునా విలేకరిపై కొమ్మోజీ సత్తిబాబు బెదిరింపులు...? - సహచర విలేకరి సహకారం..

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**


మన్యంలో ఒకే నెంబర్ తో రెండు జీపులు అమ్మకాలు !!!!
జీపుల జిమ్మిక్కులు గిరిజనులకు ఇక్కట్లు!??
జీపుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శి లు వైఖరి ఎటువైపు...?

జి మాడుగుల మండలం కేంద్రంలో నివాసి ఉంటున్న కొమ్మోజీ సత్తిబాబు జీపులు కొనడం, అమ్మడం చేయడం మొదలు కొని రికార్డులు జిమ్మికులు చేయడం 2 జీపు లకు ఒకే సాసి నెంబర్, ఒకే నెంబర్ తో అమ్మడం తోఇతని బండారం బయట పడింది. ఇలా ఇప్పటికే చాలా జీపులు జిమ్మికుల చేసి అమాయక గిరిజనులకు కట్ట బెట్టి సొమ్ము చేసుకువైనం పై వరుసగా వాస్తవ కథనాలు రాసిన సంగతి పాఠకులకు తెలిసిందే...! దీన్ని జీర్ణించుకోలేక శుక్రవారం జి మాడుగుల నుంచి కుటుంబ సభ్యులు తో పాటు సహచర విలేకరి నీ వెంట బెట్టుకొని వచ్చి బెదిరింపులకు పాల్పడ్డారు. నా మిత్రుడు పరిస్థితి గమనించి అక్కడ నుండి తీసుకొని వెళ్ళియవడం తో కొంత సద్దు మణిగింది. అంటే వాస్తవ వరుస కథనాలు రాస్తే విలేకర్లపై దాడులు, బెదిరింపులకు పాల్పడుతారా...? అందులో ఒక పత్రిక విలేకరి సహకారం అందించడం వెనక అంతర్యం ఏమిటో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. వారి మూలంగా ప్రాణ హానీ కూడా జరగ వచ్చని అనుమానం వ్యక్తం అవుతుంది.

## నేడు చోడవరం లో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటన

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర గనులు, భూగర్భ, అబ్కారీ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర, కలెక్టర్ విజయ కృష్ణన్ నేడు చోడవరం నియోజకవర్గంలో జరుపు నాన్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు శుక్రవారం తెలిపారు. ఉదయం 7 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరుతారు.ఉదయం 8 గంటలకు విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ కి చేరుకుంటారు.ఉదయం 10 గంటలకు వడ్డాది వంతెన కాజ్ వే మరమ్మతులకు సుమారు 8 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేస్తారు. ఉదయం 10:30 గంటలకు, విజయరామరాజుపేట వంతెన కాజ్ వే మరమ్మతులకు సుమారు 15 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11 గంటలకు చోడవరం పంచాయతీ కార్యాలయం లో గల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయం ప్రారంబోత్సవం. ఉదయం 11:30 గంటలకు చోడవరం హాస్పిటల్ కు సుమారు 6 కోట్ల రూపాయలుతో 100 పడకలు ఆసుపత్రి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు చోడవరం హాస్పిటల్ ఆవరణలో పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారు.
మధ్యాహ్నం 2 గంటలకు చోడవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు మంజూరు అయిన వారికి చెక్కులు పంపిణీ చేస్తారని తెలిపారు

## అంగన్వాడి కార్యకర్త విజయ కుమారి ని ఘనంగా సన్మానించిన మహిళలు

**నీలగిరి వార్తా. ప్రతినిధి ఆగస్టు 5**

మార్కాపురం మండల పరిధిలోని ఐ సి డి ఎస్ సెక్టార్ ప్రాజెక్టు గజ్జలకొండ పరిధిలోని 519 రాయవరం గ్రామం నందు గల అంగన్వాడి కార్యకర్త కె విజయ కుమారి ని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం న కొంతమంది తల్లులు దృశ్యాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్త విజయ కుమారి చేసిన సేవలకు గుర్తుగా ఈ సన్మానం చేయడం జరిగిందని తెలిపారు..అనంతరం అంగన్వాడి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు..



## ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

### ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ

### పెట్టుబడుల ఆకర్షణకు సహకరించాలని వినతి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5నీలగిరి వార్త ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 45 నిమిషాలపాటు ఈ భేటీ- కొనసాగింది. ఈ సందర్భంగా యోగాంధ్ర టేబుల్ బుక్ను ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోదీ. ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో చర్చించారు లోకేష్. జీఎస్టీ స్లాబ్ల హేతుబద్ధీకరణ, సంస్కరణల అమలుపై ప్రధాని మోదీకి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యారంగంలో ఉపయోగించే పలు రకాల వస్తువులపై పన్ను తగ్గించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఏపీలో పెట్టు-బడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధానికి వివరించారు. ఆంధ్రప్రదేశ్లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ-, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు.

## విజయ లక్ష్మి రెండో బ్లాక్ అహ్మద్ గూడ టు బిహెచ్కె సొసైటీ డైరెక్టర్ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**



అహ్మద్ గూడ టు బిహెచ్కె సొసైటీ ఎన్నికల్లో ఫేస్-1, బ్లాక్-2 నుంచి సందీప్ భార్య శ్రీమతి విజయ లక్ష్మి డైరెక్టర్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ, సొసైటీలోని లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను విజయ లక్ష్మి నాయకత్వంలో పరిష్కరించేందుకు తమ కృషి ఉంటుందని హామీ ఇచ్చారు.సందీప్ మాట్లాడుతూ, "గత రెండు సంవత్సరాలుగా మంజూరు చేసిన సౌకర్యాలు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయి. ముఖ్యంగా, అన్ని బ్లాకుల్లో స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా రిపేర్లు చేయించేందుకు చొరవ చూపుతాం. అలాగే, ట్యాక్స్ అసెస్మెంట్ సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం కోసం కృషి చేస్తాం," అని తెలిపారు.
విద్యార్థుల సౌకర్యం కోసం సొసైటీ సమీపంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రస్తుతం విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు అధికారులతో సమన్వయం చేస్తామని సందీప్ హామీ ఇచ్చారు. అదే విధంగా, సొసైటీ నివాసితుల ఆరోగ్య అవసరాల కోసం బస్తీ దవాఖాన ఏర్పాటుకు సంబంధిత అధికారులతో చర్చలు జరిపి, త్వరితగతిన పరిష్కారం చూపేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. "మా లక్ష్యం సొసైటీ నివాసితులందరికీ మెరుగైన జీవన పరిస్థితులు కల్పించడం. సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించి, అహ్మద్ గూడ టు బిహెచ్కె సొసైటీని ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా మార్చేందుకు మా పూర్తి స్థాయి కృషి ఉంటుంది," అని సందీప్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## చోడవరం సబ్ జైల్ ఖైదీల పరారు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం సబ్ జైల్ నుండి ఇరువురు ఖైదీలు పరారయ్యారయ్యారు. శుక్రవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయం లో ఇద్దరు రిమాండ్ ఖైదీలు సినిమా లో చూపిన విధం గా పరారయ్యారు.బెజవాడ





రాము, నక్క రవికుమార్ అనే ముద్దాయిలు దొంగతనం పెన్షన్స్ నగదు స్వాహా చేసిన కేసులో నిందితులు. ఇరువురు నిందితులు సబ్ జైల్లోని జైల్ వార్డెన్ తలపై సుత్తితో దాడి చేసి జైలు నుండి పారిపోవారు.
ముద్దాయిల్లో బెజవాడ రాము అనే వ్యక్తి చోరీ కేసులో నిందితుడు.నక్కా రవికుమార్ పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తు పెన్షన్ సొమ్మును మాయం చేసిన కేసు లో శిక్షను అనుభవిస్తున్నారు. వీరు ఇరువురు పరారు కావడంపై ఈ ప్రాంతంలో తీవ్ర సంచలనం రేకెత్తింది.

## సంపంగిదాటు పివిటిజి గ్రామానికి రహదారి కల్పించాలీ

**అల్లూరి జిల్లా నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి జిల్లా పెదబయలు మండలం కుంతుర్లా పంచాయతీకి చెందిన మారుమూల పివిటిజి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలంటూ ఆదివాసి గిరిజనులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. సంపంగిదాటు, గ్రామంలో సుమారుగా 30 కుటుంబాలు కలిగి ఉన్నప్పటికీ ఇప్పటివరకు రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారూ శుక్రవారం గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మణుగూరు బాబుజి ఆధ్వర్యంలో గ్రామస్తులు నిరసన ద్వారా ప్రభుత్వానికి వెంటనే రోడ్డు సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సుమారు 25 మంది పిల్లలు ఉన్నారు పాఠశాల భవనం లేదు, అంగన్వాడి భవనం లేదు పిల్లలు చదువుకోవాలంటే పక్క గ్రామానికి 3కిలోమీటర్లు నడుచుకొని వాగు దాటి వెళ్లాలని అన్నారు, నిత్యవసర సరుకులు, రేషన్, ఆసుపత్రికి, సంక్షేమ పథకాలు, పంచాయతీకి పోవాలన్న రహదారి లేక అనేక ఇబ్బందులు పడి పొందలేకపోతున్నారు
అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన ఇప్పటికీ పరిష్కారం చేయలేదు, కేవలం కొలతల వరకే పరిమితం అన్నారు.పీఎం జన్మన్ ద్వారా మంజూర్ అయినటువంటి గృహాలు కట్టుకోవాలన్న రహదారులేక, సిమెంటు, ఇసుక వంటి మెటీరియల్ తెచ్చుకోలేక నిర్మించుకోలేకపోతున్నారునారు.అందుకు జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పీఓ, రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని మా సమస్యలను గుర్తించి వెంటనే రోడ్డు సదుపాయం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పీసా కమిటీలు, గ్రామస్తులు, పాల్గొన్నారు








# హాస్యాన్ని పండిస్తూ సాగే ప్రేమ కథ కొత్త తరహాలో ...లిటిల్ హార్ట్స్



ఈటీవీ విన్ ప్రొడక్షన్ నుంచి వస్తున్న మొట్ట మొదటి థియేట్రికల్ సినిమా 'లిటిల్ హార్ట్స్'. '90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్'తో యువతకు చేరువైన మౌళి తనూజ్ ఇందులో కథానాయకుడిగా నటించగా, ఆ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు ఆదిత్య హసన్ దీనికి నిర్మాత కావడం విశేషం. అఖిల్ (మౌళి తనూజ్) చదువుల్లో అంతంత మాత్రమే. అందుకే ఎంసెట్‌లో ర్యాంక్ రాదు. పేమెంట్ సీట్‌తో ఏదో ఒక కాలేజీలో ఇంజినీరింగ్ చేరాలనుకుంటాడు. కానీ, తండ్రి గోపాలరావు (రాజీవ్ కనకాల) మాత్రం లాంగ్ టర్మ్ కోచింగ్‌కి పంపిస్తాడు. కాత్యాయని (శివానీ నాగారం)ది కూడా అదే కథే. ఆమె తల్లిదండ్రులిద్దరూ డాక్టర్లే. తమ కూతురిని కూడా డాక్టర్‌గా చూడాలనేది వాళ్ల లక్ష్యం. అందుకే కాత్యాయని కూడా ఇంటర్ తర్వాత లాంగ్‌టర్మ్ కోచింగ్‌లో చేరుతుంది. అక్కడే అఖిల్, కాత్యాయని పరిచయమవుతారు. ఆ పరిచయం ప్రేమకు దారితీస్తుంది. అఖిల్ తన మనసులో మాటని బయట పెడతాడు. అప్పుడు కాత్యాయని తనకు సంబంధించిన ఓ విషయాన్ని బయట పెడుతుంది. దాంతో ఈ జంట ప్రేమకథలో ఓ పెద్ద మలుపు తీసుకుంటుంది. స్కూల్ డేస్‌లోనూ... కాలేజీలోనూ మొగ్గ తొడిగిన ప్రేమకథలతో తరచూ సినిమాలు వస్తూనే ఉంటాయి. క్యాంపస్ స్టోరీలుగా, రొమాంటిక్ కామెడీ కథలుగా అవి తెలుగు ప్రేక్షకులకు సుపరిచితం. వాటికి భిన్నంగా కోచింగ్ సెంటర్ నేపథ్యంలో సాగే ప్రేమకథతో ఈ చిత్రం రూపొందింది. ట్రైలర్‌లో చెప్పినట్టే అంతగా చదువు అబ్బని ఓ అబ్బాయి, అమ్మాయి చుట్టూ తిరిగే కథ ఇది. చాలా సింపుల్‌గానే ఉంటుంది. కానీ, కావల్సినంత ఫన్‌ని పండిస్తుంది. యువతరం నేపథ్యంలో సాగే ఇలాంటి సరదా సరదా సినిమాలు ఈ మధ్య కాలంలో రాలేదు. హీరోకి ముందే ఓ ప్రేమకథ ఉన్నా... హీరోయిన్‌కి దగ్గరయ్యేందుకు అతను చేసే ప్రయత్నాలే ప్రధానంగా ప్రథమార్ధం సాగుతుంది. తన కొడుకు గురించి ఐఐటీ-, ఎన్ఐటీ- అంటూ పెద్ద పెద్ద కలలు కని, నిరాశచెందే ఓ ఫ్రస్టేటెడ్ తండ్రిగా రాజీవ్ కనకాల.. అంతే ఫ్రస్టేషన్‌తో కనిపించే హీరో ఫ్రెండ్ మధు (జయకృష్ణ) చేసే సందడి ప్రథమార్ధానికి హైలైట్. కాత్యాయని పాట చుట్టూ అల్లిన సన్నివేశాలు ద్వితీయార్ధానికి మరింత బలాన్ని ఇచ్చాయి. రచనలో ఉన్న బలం అది. హీరోయిన్ ఇంట్లో సన్నివేశాలు, హీరో తమ్ముడు చేసే అల్లరి, బాహుబలి రిజల్ట్‌ని హీరోహీరోయిన్ల ప్రేమకథతో ముడిపెడుతూ సినిమాని నడిపించిన తీరు... ఇలా ప్రతి ప్రయత్నం, ప్రతి పాత్ర నవ్వులు పంచేదే. ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన హాస్యం ఈ సినిమాకి కలిసొచ్చే మరో అంశం.

# డిసెంబర్‌లో విడుదలకు సిద్ధంగా అఖండ-2




నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'అఖండ 2' విడుదలపై అభిమానుల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో విజయం సాధించిన 'అఖండ' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా, తొలుత సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతుందన్న ప్రకటన వచ్చినా, తర్వాత రిలీజ్ వాయిదా పడింది.తాజాగా ఓ పబ్లిక్ ఈవెంట్‌లో పాల్గొన్న బాలకృష్ణ, 'అఖండ 2' రిలీజ్‌పై స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో సినిమా థియేటర్లలోకి వస్తుందని తెలిపారు. అయితే ఖచ్చితమైన విడుదల తేదీని మాత్రం వెల్లడించలేదు. ఫ్యాన్స్ అంచనాల ప్రకారం, డిసెంబర్ 5 శుక్రవారం కావడంతో అదే రోజు రిలీజ్ అయ్యే అవకాశముంది. కానీ సినిమా మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఇప్పటికే బాలకృష్ణ తన డబ్బింగ్ పార్ట్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్పీడ్‌లో సాగుతున్నాయి. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటంతో, సినిమాకు కావాల్సిన మాస్ విజువల్ ఎఫెక్ట్ డెలివర్ చేయాలంటే మరికొంత సమయం అవసరం కావడంతోనే రిలీజ్ వాయిదా వేశామని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాలో బాలయ్య సరసన సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. విలన్ పాత్రలో ఆది పినిశెట్టి కనిపించ నున్నారు. మాస్, ఆధ్యాత్మికత, సామాజిక అంశాలు, యువతకి సందేశం ఇలా విభిన్న అంశాలను మిళితం చేస్తూ బోయపాటి శ్రీను ఈ సినిమాను భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు- సమాచారం. తమన్ సంగీతం, పవర్‌ఫుల్ డైలాగ్స్, భారీ యాక్షన్ సన్నివేశాలు అభిమానులకు మాస్ ఫెస్టివల్‌ను తలపించేలా ఉంటాయని టాక్. రిలీజ్‌కు ముందే ఈ సినిమా డిజిటల్ హక్కులు భారీ ధరకు అమ్ముడయ్యాయని సమాచారం. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం, ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జియో హాట్‌స్టార్', రూ.85 కోట్లు- చెల్లించి డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకుంది. సింహా, లెజెండ్, అఖండ వంటి హిట్ చిత్రాల తర్వాత బాలయ్య - బోయపాటి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో విశ్వాసం మరో లెవెల్‌కి చేరింది. ఇప్పుడు అదే జోడీ నుంచి వస్తున్న 'అఖండ 2' మరింత భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది.

# కాంతారా -2లో రిషబ్ యాక్షన్ సన్నివేశాలు

కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' 2022లో వచ్చిన 'కాంతార'కు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషబ్ స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలను రిషబ్ స్వయంగా చేశారని తెలిపారు. ఒక్క యాక్షన్ సన్నివేశంలో కూడా డూప్ ఉపయోగించలేదు. రిషబ్ రిస్క్ చేసి ఎన్నో స్టంట్స్ చేశారు. ఆయన కెరీర్‌లో ఇప్పటి వరకూ చేయని యాక్షన్ సన్నివేశాలను కూడా డూప్ లేకుండా చేశారు. కత్తి యుద్ధం, గుర్రపు స్వారీలతో పాటు- యుద్ధ కళగా ప్రాచుర్యం పొందిన కలరిపయట్టు-లోనూ శిక్షణ తీసుకున్నారు. నేను ఇప్పటి వరకూ చాలా మంది నటు-లతో వర్క్ చేశాగానీ రిషబ్‌లాంటి హీరోను చూడలేదు. 'నేను నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని అనడు.. నేను బ్రతికి ఉన్నంత వరకూ దీన్ని చేస్తాను' అని చెబుతాడు. ఆయన ఎంతో మందికి స్ఫూర్తి అంటూ స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ హీరో రిషబ్‌పై ప్రశంసలు కురిపించారు. కాంతార' రూ. 16 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, రూ. 400 కోట్లు వసూళ్లు చేయడం విశేషం. తొలిభాగం కథ ఎక్కడి నుంచి ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను 'కాంతార చాప్టర్ 1'లో చూపించనున్నారు. పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ప్రీక్వెల్‌లో ఎక్కువగా ఉండనున్నాయి. ముందుగా కన్నడలో విడుదలై హిట్‌గా నిలిచిన 'కాంతార'.. ఆ తర్వాత ఇతర భాషల్లో డబ్ అయిన సంగతి తెలిసిందే. 'కాంతార 2'ను ఒకేసారి అన్ని భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.






# ఫుల్ జోష్‌లో మన శంకర వరప్రసాద్ గారు తాజా షూటింగ్ షెడ్యూల్ విడుదల

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్రకథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. చిరుతో పాటు- ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌తో ఉంది. తాజా అప్‌డేట్‌ను చిత్రబృందం షేర్ చేసింది. కొత్త షెడ్యూల్‌కు సంబంధించిన వివరాలను పంచుకుంది. ఇప్పటికే ఈ సినిమా కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో షెడ్యూల్‌ను ప్రారంభించారు. నేటి నుంచి సెప్టెంబర్ 19 దాకా చిత్రీకరణ జరగనుంది. ఇందులో రెండు పాటలు చిత్రీకరించనున్నట్లు- టీమ్ తెలిపింది. ఇవి కొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని పేర్కొంది. సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు- టీమ్ తెలిపింది. వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. తాజాగా సాహు గారపాటి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అక్టోబర్ 5 నుంచి నిర్వహించనున్న మరో షెడ్యూల్‌లో వెంకటేశ్ భాగం కానున్నట్లు- తెలిపారు ఇక వచ్చే ఏడాది చిరంజీవి వరుసగా రెండు సినిమాలతో అలరించనున్నారు. ఏడాది ప్రారంభంలో సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్‌గారు'తో సందడి చేసేందుకు సిద్ధమవుతుండగా.. వేసవిలో 'విశ్వంభర'తో పలకరించనున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా 'విశ్వంభర' ముస్తాబవుతోంది. ఇందులో వీఎఫ్ఎక్స్‌కు అధిక ప్రాధ్యానత ఉండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో 5 శాతం మాత్రమే వీఎఫ్ఎక్స్ ఉపయోగించారు. 'విశ్వంభర'లో చిరు సరసన త్రిష కనిపించనుండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో నయనతార నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో వీటిపై అంచనాలు నెలకొన్నాయి.